


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 231 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 27 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :231 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 27 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం

- వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు
- గతంలో తనను 16 నెలుల జైల్లో ఉంచారని వెల్లడి
- ప్రజలే అండగా నిలిచారని స్పష్టీకరణ
- ఇప్పుడు కూడా ప్రజలే తీవ్రంగా స్పందిస్తారని ఆశాభావం



**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసుకున్నారు. పీఏసీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా,

ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది నక్సలైట్లు మృతి!



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లా ధర్మ తాళ్లగుడెం పరిధిలోని కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 38 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు సమాచారం. గతవారం రోజులుగా కర్రెగుట్టలే లక్ష్యంగా భద్రతా దళాలు ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. సుమారు 5,500 మందితో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్‌పీఎఫ్, ఎస్‌టీఎఫ్ సైనికులు భారీ కూంబింగ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈరోజు జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 38 మంది నక్సలైట్లు మృతిచెందినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కాం కేసు: సజ్జల శ్రీధర్ రెడ్డికి రిమాండ్

- ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో సిట్ దూకుడు
- మొన్న ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డి అరెస్ట్
- నిన్న విజయవాడలో ఏసీబీ కోర్టులో హాజరు
- మే 6 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించిన న్యాయమూర్తి



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు మే 6వ తేదీ వరకు రిమాండ్ విధించింది. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అతడిని విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఆరో నిందితుడిగా (ఏ6) ఉన్న శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విజయవాడకు తరలించి, నేడు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయమూర్తి, శ్రీధర్‌రెడ్డికి మే 6 వరకు జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం కుంభకోణానికి సంబంధించి జరిగిన కుట్రలో శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు.

వివరాలు 2లో..

## ఏం జరిగినా ఎదుర్కొంటాం: పహల్గాం ఉగ్రదాడిపై నోరు విప్పిన పాక్ ప్రధాని



**పెన్ పవర్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్

వివరాలు 2లో..

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం



- జీవీఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీధర్‌పై కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయం
- 74 మంది సభ్యుల మద్దతుతో తీర్మానం నెగ్గినట్లు కార్పొరేటర్ల వెల్లడి
- శ్రీధర్ అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని కూటమి కార్పొరేటర్ల ఆరోపణ!
- నాలుగేళ్లుగా కనీస వసతులు (వీధి దీపాలు, నీళ్లు) కల్పించలేదని విమర్శ
- విశాఖను అభివృద్ధి పథంలో నడిపిస్తామని కూటమి సభ్యుల ధీమా

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో అందాల పోటీలు.. నందిని గుప్తాకు స్వాగతం పలికిన పొన్నం ప్రభాకర్, స్మితా సబర్వాల్

- ఫెమినా మిస్ ఇండియా 2023 నందిని గుప్తా హైదరాబాద్‌కు రాక
- మిస్ వరల్డ్ 2025 పోటీల ప్రచారంలో భాగంగా పర్యటన
- బేగంపేట టూరిజం ప్లాజాలో మంత్రి పొన్నం, స్మితా సబర్వాల్ స్వాగతం
- మే 7 నుంచి 31 వరకు తెలంగాణలో 72వ మిస్ వరల్డ్ పోటీలు

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ రాష్ట్రం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 72వ మిస్ వరల్డ్ 2025 అందాల పోటీల ప్రచారంలో భాగంగా 'ఫెమినా మిస్ ఇండియా 2023' విజేత నందిని గుప్తా శనివారం హైదరాబాద్ నగరానికి విచ్చేశారు. బేగంపేటలోని టూరిజం ప్లాజాలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్,

వివరాలు 2లో..




## స్టూడెంట్ వీసాపై వెళ్లి.. ఉగ్రవాదిగా మారి

- జమ్ము నుంచి పాకిస్తాన్ వెళ్లిన ఆదిల్ అహ్మద్ థోకర్
- పహెల్గాం ఉగ్రదాడిలో కీలక నిందితుడు
- స్వస్థలం అనంత్ నాగ్ జిల్లా గుర్రె గ్రామం
- 2024లో పూంచ్ సెక్టార్ నుంచి దొంగ చాటున టెర్రరిస్టుల టీమ్ తో రీ ఎంట్రీ



**పెన్ పవర్ డెస్క్:** పహెల్గాం ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి నిందితుల్లో ఒకరైన ఆదిల్ అహ్మద్ థోకర్ 2018లో పాకిస్తాన్‌కు స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆరు సంవత్సరాల తర్వాత ముగ్గురు నుండి నలుగురు ఉగ్రవాదులతో తిరిగి వచ్చాడని నిఘా వర్గాలు తెలిపాయి. జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారాలోని గుర్రే గ్రామానికి చెందిన ఆదిల్ అహ్మద్ థోకర్, పహల్గామ్‌లోని బైసరన్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి వ్యూహం పన్నిన వారిలో ఒకడు. నిఘా అధికారుల ప్రకారం, థోకర్ భారత్

వివరాలు 2లో..

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్

- ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లు కాదు.. రూ.10 వేల కోట్లకు పైనే అన్న ఎమ్మెల్యే
- అధికారిక సేల్ తగ్గించి అక్రమంగా అమ్మేసి వేల కోట్లు దోచేశారని ఆరోపణ
- అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



వివరాలు 2లో..

## పోప్ ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి.. అంత్యక్రియలకు హాజరైన భారత రాష్ట్రపతి ముర్ము, ప్రపంచ నేతలు

- పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఘనంగా నిర్వహణ
- 2.5 లక్షల మందికి పైగా సామాన్య ప్రజలు, 100కు పైగా దేశాల ప్రతినిధులు హాజరు
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలో భారత బృందం నివాళి
- ప్రపంచ శాంతి కోసం పోప్ నిరంతరం పాటుపడ్డారన్న కార్డినల్ రే
- పోప్ కోరిక మేరకు వాటికన్ వెలుపల రోమ్‌లోని బేసిలికాలో ఖననం పూర్తి

**పెన్ పవర్ డెస్క్:**రోమన్ క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్ర ద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగా యి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల

వివరాలు 2లో..



## ఫిట్జీపై ఈడీ కొరడా... డైరెక్టర్ ఇంట్లో రూ. 4.89 కోట్ల విలువైన బంగారం సీజ్

- ఫిట్జీ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, కార్యాలయాల్లో ఈడీ విస్తృత సోదాలు
- రూ. 4.89 కోట్ల విలువైన నగలు, రూ. 10 లక్షల నగదు స్వాధీనం
- విద్యార్థుల నుంచి రూ. 206 కోట్లు వసూలు చేసి మోసం చేశారనే ఆరోపణలు
- నిధుల మళ్లింపు, 32 కేంద్రాల మూసివేతతో 14,411 మంది విద్యార్థులు ప్రభావితం
- పీఎంఎల్ఏ కింద కేసు నమోదు చేసి ఈడీ దర్యాప్తు ముమ్మరం




**పెన్ పవర్ డెస్క్:**దేశవ్యాప్తంగా పలు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న ఫిట్జీ సంస్థలో భారీ ఆర్థిక మోసం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి

వివరాలు 2లో..

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో పథకం ప్రారంభించాం



**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించారు. దీనిపై సీఎం చంద్రబాబు ఎక్స్ లో స్పందించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా మత్స్యకారులకు వేట విరామ కాలంలో అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గతంలో రూ.10 వేలుగా ఉన్న ఈ సహాయాన్ని రూ. 20 వేలకు పెంచామని, ఈ పథకం కింద నేడు 1,29,178 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 258.35 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. వేట నిషేధ సమయంలో ఆదాయం లేక మత్స్యకారులు పడే ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా చూశానని, వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొనే ఈ సాయాన్ని రెట్టింపు చేయాలని నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు. కష్టపడి పనిచేసే స్వభావం ఉన్నవారికి అండగా నిలవడం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పథకం ప్రారంభం సందర్భంగా తాను శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గ పరిధిలోని బుడగట్లపాలెం గ్రామాన్ని సందర్శించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

వివరాలు 2లో..

- మత్స్యకారుల సేవలో పథకం ప్రారంభించిన కూటమి ప్రభుత్వం
- శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం గ్రామంలో చంద్రబాబు పర్యటన
- మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న వైనం

## ఎడిటర్ వ్యూ

# "గేరు" మార్చనున్నారా?

**కేసీఆర్ చేయబోయే కీలక ప్రకటన అదేనటగా.. అంతటా ఉత్కంఠ**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం మాట్లాడనున్నారు? బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు వరంగల్ లో జరగనున్నాయి. ఈ సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఐదు లక్షలకు మందికి పైగా ప్రజలు హాజరయ్యే అవకాశముందని చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సమావేశంలో కీలక ప్రసంగం చేయనున్నారు. అయితే ఆయన కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేయడం మామూలే. ఎందుకంటే రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు తిరస్కరించాలని ఈ వేదికగా పిలుపు నివ్వనున్నారు. అదే సమయంలో పార్టీ పరంగా కీలక నిర్ణయం ప్రకటించే అవకాశముందని కూడా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నేటికీ కేసీఆర్ ను అభిమానించే వాళ్లు లక్షల్లో ఉన్నారు. ఆయన వల్లనే తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని భావించే వారు అనేక మంది ఉన్నారు.

**తెచ్చింది కేసీఆర్ అని...**

ఎవరు అవునన్నా కాదన్నా కేసీఆర్ అంటే రాజకీయాల్లో ఒక బ్రాండ్. ఆయన కేవలం తన మాటలతోనే తెలంగాణ రాష్ట్రాన్ని వచ్చేట్లు చేయడంలో ప్రధాన పాత్రపోషించారన్నది కూడా వాస్తవం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ తెచ్చింది ఎవరు అంటే? మాత్రం అందరి వేళ్లు గులాబీ బాస్ వైపు చూపతాయి. అందుకే కేసీఆర్ కు రాజకీయాల్లో ఒక ప్రత్యేకత ఉంది. 2001లో బీఆర్ఎస్ పార్టీని స్థాపించినా ఎన్నో కష్టాలు, ఎదురుదెబ్బలు తగిలినా కూడా చలించకుండా ముందుకు సాగారు. నేతలు పార్టీని వీడివెళ్లడంతో పాటు పదేళ్ల పాటు అధికారంలోకి రాలేకపోవడంతో ఉప ఎన్నికలకు వెళ్లి సత్తా చాటారు. 2014 నుంచి వరసగా పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చారు. అదే సమయంలో రాష్ట్రాన్ని విద్యుత్తు పరంగా ముందు వరసలో నిలిపారనడంలో ఎలాంటి సందేహం లేదు.

**పదేళ్ల పాలనలో...**

అయితే కేసీఆర్ పదేళ్ల పాలన కొందరికి ఇబ్బందిగా మారింది. కేవలం ఆయన ప్రగతి భవన్ కే పరిమితమవ్వడంతో పాటు కుటుంబ సభ్యుల జోక్యం, నియంతలలా వ్యవహరించడం, ఆందోళనలకు కూడా అవకాశమివ్వకపోవడం ఒకింత మైనస్ గా మారాయి. తెలంగాణ ప్రజలు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వారికి కనీసం ఆందోళన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా చేయడం జనాలను గులాబీ పార్టీ దూరమయింది. మరోవైపు తమ ఇంటిపార్టీగా భావించిన టీఆర్ఎస్ ను 2023 ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ గా మార్చడం కూడా ప్రజలు స్వాగతించలేకపోయారు. తెలంగాణ పార్టీ కాదని, వేరే ప్రయోజనాలను ఆశించి దీనినివిస్తరించారన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా నెలకొంది. దీంతో పాటు ఒక్కసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశమివ్వాలని కూడా ప్రజల్లో కలిగిన ఆలోచనతో బీఆర్ఎస్ ఓటమి పాలయింది.

**వరంగల్ వేదికగా...**

ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో అధికారానికి దూరమయింది. అదే సమయంలో పార్లమెంటు ఎన్నికల సమయానికి కూడా అది పుంజుకోలేకపోయింది. ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. దీంతో ఇక ఈ వరంగల్ సభ నుంచి బీఆర్ఎస్ ను తిరిగి టీఆర్ఎస్ గా కేసీఆర్ మారుస్తారని, ప్రజలు కోరుకుంటున్నదదే కావడంతో పాటు తాను కూడా ఇక నేలవిడిచి సాము చేయకూడదని ఆయన నిర్ణయించుకున్నట్లు ప్రచారం పెద్దయెత్తున జరుగుతుంది. ప్రసంగాలతో నే కాదు.. ఇక చేతల్లోనూ చూపించాలని కేసీఆర్ డిసైడ్ అయ్యారని సమాచారం. అందుకే బీఆర్ఎస్ పార్టీని తిరిగి టీఆర్ఎస్ గా మార్చడం ఒక కీలక ప్రకటన ఈ సభ ద్వారా చేస్తారని తెలిసింది. మొత్తం మీద కేసీఆర్ రేపు మాట్లడే అవకాశముందని అంటున్నారు. అదే సమయంలో పార్టీలో కూడా సమూల ప్రక్షాళనతేవడంతో పాటు అన్ని వర్గాలకు స్థానం కల్పించేలా నిర్ణయం తీసుకోనున్నారు

## ఏం జరిగినా ఎదుర్కొంటాం: పహల్గాం ఉగ్రదాడిపై నోరు విప్పిన పాక్ ప్రధాని

- మొదటి పేజీ తరువాయి

పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. "పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం" అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. "భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం" అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

# పోప్ ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి.. అంత్యక్రియలకు హాజరైన భారత రాష్ట్రపతి ముర్ము, ప్రపంచ నేతలు

- మొదటి పేజీ తరువాయి

మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది.

సెయింట్ పీటర్స్ బేసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. "గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది" అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు.

అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని 'బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరే'కు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బేసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది.

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్‌మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.

# జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

**పెన్ పవర్ డెస్క్:** విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూటమి (టీడీపీ-జనసేన-బీజేపీ) కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. ఈ పరిణామంతో కూటమి సభ్యులు సంబరాలు చేసుకున్నారు. డిప్యూటీ మేయర్ శ్రీధర్ అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడామని వారు వ్యాఖ్యానించారు. అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం కూటమి కార్పొరేటర్లు మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో విశాఖ నగరంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. కనీసం వీధి దీపాలు వెలిగించలేని, తాగునీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. తమ అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని, ఇది విశాఖ ప్రజల విజయమని అన్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు కూడా తమకు న్యాయం జరగలేదనే భావనతో, అభివృద్ధి కాంక్షించి అవిశ్వాసానికి మద్దతు పలికారన్నారు.

గత పాలనలో జరిగిన అవినీతికి, అభివృద్ధి రాహిత్యానికి ఈ అవిశ్వాస విజయంతో ముగింపు పలికామని కూటమి కార్పొరేటర్లు పేర్కొన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను కూటమి కైవసం చేసుకుంటుందని, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని వారు తెలిపారు. ఈ విజయంతో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపితమైం దని పలువురు కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు.

## ఫిట్జీపై ఈడీ కొరడా... డైరెక్టర్ ఇంట్లో రూ. 4.89 కోట్ల విలువైన బంగారం సీజ్

- మొదటి పేజీ తరువాయి

దిగింది. సంస్థ డైరెక్టర్ డి.కె. గోయల్ నివాసం, సీఈవో, సీఓఓ, సీఎఫ్ఓలతో పాటు పలు అధికారిక కార్యాలయాల్లో ఈడీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని రూ. 4.89 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ. 10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

ద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో వసూలు చేసిన నిధులను యాజమాన్యం పక్కదారి పట్టించి, వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారని, అధ్యాపకులకు జీతాలు కూడా చెల్లించలేదని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు ఈడీ పేర్కొంది. ప్రస్తుతం నడుస్తున్న బ్యాచ్‌ల విద్యార్థుల నుంచి సుమారు రూ. 206 కోట్లు వసూలు చేశారని, అయితే వారికి చెప్పినట్లుగా విద్యా సేవలు అందించలేదని ఈడీ తెలిపింది. నిధులను దుర్వినియోగం చేయడం వల్లనే ఘజియాబాద్, లక్నో, నోయిడా, ఢిల్లీ, భోపాల్, ముంబై సహా దేశవ్యాప్తంగా 32 కోచింగ్ సెంటర్లను ఆకస్మికంగా మూసివేశారని, దీనివల్ల 14,411 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఈడీ వివరించింది.

నోయిడా, లక్నో, ఢిల్లీ, భోపాల్ సహా పలు పోలీస్ స్టేషన్లలో ఫిట్జీ యాజమాన్యంపై నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూూ%) కింద కేసు నమోదు చేశారు. సోదాల్లో కీలకమైన పత్రాలు, డిజిటల్ ఆధారాలు లభించాయని, విద్యా సేవల ముసుగులో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసేందుకు పథకం ప్రకారం నిధులను పక్కదారి పట్టించినట్లు ప్రాథమిక ఆధారాలు సూచిస్తున్నాయని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోంది.

# ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను జగన్ సర్కార్ అనుమతించలేదని ఆరోపించారు. ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లకు పరిమితం కాలేదని, రూ.10 వేల కోట్లకు పైనే అని అన్నారు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కొంపముంచిందని, 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టిందని గుర్తు చేశారు. ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయన్నారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదని తెలిపారు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు... మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు... ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయని, కానీ లక్షల క్రేట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయినట్లు లెక్క చూపించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టుమెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టిలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారని ఆరోపించారు.

మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి చెందిన మెక్ డోవెల్ డిస్టిలరీ మూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టిలరీలను అడ్డంగా మూసేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులుబాటును కూడా తొక్కేశారని, తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారని... జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు.

ఐఎస్ఐ గుర్తింపు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్.జీ.ఎస్ లేబరేటరీ జగన్ ప్రభుత్వం విక్రయించిన సొంత మద్యం బ్రాండ్లపై సంచలన విషయాలను బయటపెట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోపులరిక్ యాసిడ్, డైఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చిందన్నారు. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతారని స్పష్టంగా నివేదికలు ఉన్నాయని తెలిపారు.

ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది మంచాన పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాలను తీసేయడం దుర్మార్గమన్నారు.

కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుందని, డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. బ్రాండ్ ను బట్టి క్రేట్(48 బాటిల్స్) కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారని, అనఫిషియల్ సేల్ తో ఒక్కో క్రేట్ కు రూ.10 వేల వరకు ఆర్జించారని తెలిపారు. నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది.. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలని ఆయన కోరారు. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని, వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలని ప్రశ్నించారు.

క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్ రెడ్డి రైట్లు, లెఫ్టులు ఎవరైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్ చేశారు. మధ్యలో లక్షల క్రేట్ల మద్యం సేల్ ఎందుకు తగ్గిపోయిందో సమాధానం చెబుతారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి కల్తీ మద్యం పోసి ప్రాణాలు తీయడం క్షమించరాని నేరం అన్నారు.

## హైదరాబాద్‌లో అందాల పోటీలు.. నందిని గుప్తాకు స్వాగతం పలికిన పొన్నం ప్రభాకర్, స్మితా సబర్వాల్

- మొదటి పేజీ తరువాయి

నందిని గుప్తాను శాలువాతో సత్కరించి, మిస్ వరల్డ్ పోటీల విజయవంతానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులను, పర్యాటకులను మరింతగా ఆకర్షించే లక్ష్యంతో ఈ అంతర్జాతీయ స్థాయి అందాల పోటీలకు ఆతిథ్యం ఇస్తోంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించే ఈ పోటీలు మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పోటీలలో సుమారు 140 దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొంటారని అంచనా. పోటీలలో భాగంగా వివిధ కార్యక్రమాలను తెలంగాణలోని చారిత్రక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన 10 ప్రాంతాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, ప్రారంభ, ముగింపు వేడుకలను హైదరాబాద్ మహానగరంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ భారీ కార్యక్రమం ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచానికి పరిచయం చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది.

## ఏపీ లిక్కర్ స్కాం కేసు: సజ్జల శ్రీధర్ రెడ్డికి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

గత వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారం చేపట్టిన తర్వాత, కొత్త మద్యం విధానం పేరుతో నెలనెలా రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు అక్రమంగా ముడుపులు వసూలు చేసేందుకు కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ కుట్రలో భాగంగా జరిగిన కీలక సమావేశాల్లో శ్రీధర్‌రెడ్డి కూడా పాల్గొన్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సమావేశాల్లో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, నాటి ప్రభుత్వ ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, అదే సంస్థ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్ వంటి వారు కూడా పాల్గొన్నట్లు కేసు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ ఆరోపణల నేపథ్యంలోనే సిట్ అధికారులు శ్రీధర్‌రెడ్డిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో పథకం ప్రారంభించాం

- మొదటి పేజీ తరువాయి

అక్కడ మత్స్యకార సోదరులతో నేరుగా మాట్లాడి వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నానని వివరించారు. ప్రభుత్వ పరంగా వారికి అన్ని విధాలా మేలు చేసే కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఆ కష్టజీవులతో గడిపిన సమయం, రాష్ట్ర ప్రజల కోసం మరింత కష్టపడి పనిచేయాలనే తన సంకల్పాన్ని మరింత దృఢపరిచిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్.. 38 మంది నక్సలైట్లు మృతి!

- మొదటి పేజీ తరువాయి

ఉందని సమాచారం. కానీ, మావోల మృతిపై ఇప్పటివరకు అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కాగా, కర్రెగుట్టల కూంబింగ్ కొనసాగుతున్న వేళ శుక్రవారం మధ్యాహ్నం బస్తర్ మావోయిస్టుల ఇంచార్జ్ పేరిట లేఖ ఒకటి విడుదలైంది. ఆ లేఖలో ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని, తాము శాంతి చర్చలకు సిద్ధమని కేంద్రంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు మావోలు విజ్ఞప్తి చేశారు.

## స్టూడెంట్ వీసాపై వెళ్లి.. ఉగ్రవాదిగా మారి

- మొదటి పేజీ తరువాయి

నుంచి పాకిస్తాన్ వెళ్లే ముందు సరిహద్దు అవతల పనిచేస్తున్న నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నాడు. స్టూడెంట్ వీసాపై పాకిస్తాన్‌లో చేరిన తర్వాత తన కుటుంబంతో సంబంధాలను తెంచుకున్నాడు. దాదాపు ఎనిమిది నెలల పాటు అతను ఎక్కడున్నాడనేది కుటుంబ సభ్యులకు తెలియలేదు. థోకర్ 2024 అక్టోబర్‌లో పూంచ్-రాజౌరి సెక్టార్ ద్వారా నియంత్రణ రేఖ దాటి ఇండియాలోకి వచ్చినట్టు నిఘా వర్గాలు నిర్ధారణకు వచ్చాయి. ఈ ప్రాంతంలోని భూభాగం నిటారుగా ఉన్న కొండలు, దట్టమైన అడవులు ఉంటాయి. ఇక్కడి నుంచి రావడం చాలా కష్టమని నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఈ సమయంలో థోకర్ తోపాటు నలుగురు వ్యక్తులు కూడా భారత భూభాగంలోకి వచ్చాయి. వారిలో ఒకరు పాకిస్తానీ జాతీయుడు, పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరొక ప్రధాన నిందితుడు హాషీమ్ మూసా, అతని అలియాస్ సులేమాన్ అని కూడా పిలుస్తారు. వీళ్లంతా భారత్ భూభాగంలోకి ప్రవేశించడంలో థోకర్ కీలక పాత్ర పోషించినట్టు నిఘా వర్గాలు అంచనాకు వచ్చాయి. జమ్మూలోకి వచ్చిన తర్వాత కొండలు, అటవీ ప్రాంతాల్లో నివాసం ఉన్నట్టు తెలుస్తోంది. అతనితోపాటు వచ్చిన పాకిస్తానీకి రహస్య స్థావరం ఏర్పర్చినట్టు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# యువత క్రీడల పట్ల మక్కువ చూపించడం అభినందనీయం



జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** యువత క్రీడల పట్ల మక్కువ చూపించడం అభినందనీయమని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేటలోని గుర్రప్పాలెం రోడ్డులో శ్రీ బాలాజీ రైస్ మిల్ ఎదుట ఉన్న గ్రౌండ్ లో జగ్గంపేట యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభోత్సవానికి శనివారం జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ క్రీడాకారులు అందరిని పలకరించి ఆల్ ది బెస్ట్ చెప్పారు. టోర్నీలో మొదటి మ్యాచ్ లెజెండ్స్ వర్సెస్ రైజింగ్ స్టార్స్ కి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. మ్యాచ్ కి ముందు పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీను, కురుమల్ల నాగేశ్వరరావు, మాదారపు వీరబాబు, మొగిలి గంగాధర్, ఉలిసి అయిరాజు, సూరపురెడ్డి నరేష్, కాయల మణికంఠ, సత్యంశెట్టి గణేష్, గోకేడ ప్రసాద్, గంధం శ్రీనివాస్, గుంట ముక్కల చిన్న, గోన శివ, పొన్నగంటి వీరబాబు ఇతరులు పాల్గొన్నారు.

## మత్స్య కారులకు రూ.22 కోట్లు

# వేట నిషేధ కాల భృతి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, ఏప్రిల్ 26 :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను సమగ్రంగా లక్షిత వర్గాలకు అందిస్తూ జీవనోపా దులు పెంపొందించడానికి అన్ని విధాల చేయూత న%శీ%దించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లాస్థాయిలో మ త్స్యకారుల సేవ పథకంలో భాగంగా గంగపుత్రులకు వేట నిషేధ కాల భృతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేపల వేట నిషేధ కాలం ఈనెల 15వ తేదీ నుండి జూన్ 14 వరకు ఉందని తద్వారా జీవ నాధారం కోల్పోతున్న జాలర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున రెండు నెలలపాటు జీవనభృతిని అందించారన్నారు వేట నిషేధిత సమయంలో మత్యకార కుటుంబాలు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ఒక్కొక్క కుటుం బానికి రూ.20 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించి పంపిణీ చేసిందన్నారు. కాట్రేనికోన మండలంలో 5,583, మంది, మామిడి కుదురు లో 2,070 మంది, ఐ పోలవరంలో 1,393 మంది, సఖినేటి పల్లిలో 1,356 మంది, అల్లవరం లో 704 మంది ఉప్పలగుప్తం మండలంలో 17 మంది వెరసి 11,123 మంది మత్స్య కార లబ్ధిదా రులు జిల్లా వ్యాప్తంగా రూ.22 కోట్ల 24 లక్షల 60 వేలు మేర లబ్ధిని పొందారన్నారు. మత్స్యకారులకు ప్రతి సంవత్సరం రెగ్యులర్గా వేట నిషేధం సమయంలో లబ్దినీ అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మత్స్యకార ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై పరిష్కారానికి తగు చర్యలు చేపట్టి మత్స్య కారుల జీవనోపాదులు పెంపు దలకు కృషి చేస్తామన్నారు ముమ్మిడివరం శాసనసభ్యు లు ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందే మత్స్యకార కుటుంబాలకు రూ.10 వేల సాయాన్ని రూ.20 వేలకు పెంచుతామని ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా నుండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు 2014లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం మత్యకారులకు వేట నిషేద సమయంలో నగదు రూపంలో సాయం చేయడం ప్రారంభిం చింద న్నారు. ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి దశల వారీగా వేట నిషేధిత భృతి పెంచుతూ ఇచ్చేదని. దీంతో పాటు వల లు, పడవలు, ఐస్బాక్సులు రాయితీల ద్వారా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆక్వా రంగానికి, మత్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు గతంలో రూ 10 వేలు ఉన్న నిషేధిత భృతిని రెట్టింపు చేసి అందించడం మంచి పరి ణామమన్నారు. అగ్నికుల క్షత్రియుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అదేవిధంగా అమలాపురం ముమ్మిడివరం అసెంబ్లీ నియోజక వర్గాలలో పెర్రీ పాయింట్లు మత్స్యకార పథకాల ద్వారా అభివృద్ధి పరిచి మత్స్య సంపద ను పెంచుతూ మత్స్యకారుల జీవనోపాదులను మెరు గుపరచాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఎంపికలో ఎదురైన 300 యూనిట్లు కరెంటు వాడకం, ఫోర్ వీల్ వాహనం కలిగి ఉం డడం , ఇతర త్రా సమస్యల వల్ల జిల్లాలో 344 మంది అన ర్హులుగా గుర్తించారని, కేవలం డేటా ఎంట్రీ సాంకేతికారణాల తో అర్హత సాధించ లేని వారి ని మరలా అర్హులుగా గుర్తిస్తూ జాబితా ను పునరుద్ధరించా లని సూచించారు. రాష్ట్రం ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ గంగ పుత్రుల సంక్షేమాన్ని కాంక్షించి ఇబ్బంది అయినప్పటికీ జీవన భృతిని పెంచి ఇవ్వడం హర్షనీ యమ న్నారు. స్థానికశాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరా వు మాట్లాడుతూ జిల్లాలో కనీసం రెండు హార్బర్ లను నిర్మించినట్లయితే మత్స్య కారులకు పరి పూర్ణమైన ఉపాధి లభిస్తుందని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. పెర్రీ పాయింట్ల లో మత్స్యకార రాయితీ పథకాలు అమలు చేస్తూ మత్స్య సంపదను పెంచుతూ అగ్నికుల క్షత్రియుల జీవి తాలలో వెలుగులు నింపాలని కోరారు. మత్స్యకారుల పట్ల నిబద్ధతతో రాష్ట్ర ముఖ్యమం త్రి పని చేస్తున్నారన్నారు. చివరిగా లబ్ధిదారులకు మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డీవో కే మాధవి, మత్స్యశాఖ జేడీ పీవీ శ్రీనివాసరావు, మ త్స్య కార నాయకుడు నాగిడి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు వివేకానంద, ఎస్సీ కార్పొ రేషన్ డైరెక్టర్ అశోక్, ఎఫ్ డి ఓ గోపాలకృష్ణ మత్స్య కార ప్రతినిధులు పాల్గొ న్నారు.



# ఉద్యోగుల రాక కోసం
# జనం పడిగాపులు

**ఉదయం 10:00 కావస్తున్న తెరుచుకొని సింగవరం గ్రామ సచివాలయ తలుపులు**

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 26:**సీతానగరం మండలంలో ఉదయం 10 గంటలు కావస్తున్న సింగవరం సచివాలయ తలుపులు తెరుచుకోవడం లేదు, సిబ్బంది సమయపాలన కూడా పాటించడం లేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సమయపాలన పాటించాల్సిన సచివాలయ సిబ్బంది బాధ్యతా రాహిత్యంతో వ్యవహరిస్తున్నట్లు దీన్ని బట్టి చూస్తే తెలుస్తుంది, ఉద్యోగుల రాక కోసం జనం పడిగాపులు కాస్తున్నారు. సచివాలయాల్లో సమయపాలన పాటించని పరిస్థితి ఇది ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సచివాలయాలు ఏర్పాటు చేయగా సింగవరం గ్రామ సచివాలయ సిబ్బంది దాని నిర్వచనమే మార్చేస్తున్నారు, అయితే మరోవైపు అక్కడక్కడా మాత్రం సకాలంలో విధులకు హాజరవుతున్న వారు నలుగురైదుగురి పని ఒకరు చేస్తూ అదనపు పని భారం మోస్తున్న పరిస్థితులు ఆరోపణలు కూడా ఉన్నాయి. తరచూ డిజిటల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు సెలవుల్లో ఉండటంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, నెలల తరబడి సెలవుల్లో ఉంటే ప్రజల సమస్యలు ఎలాపరిష్కారమ
వుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం మారినా అధికారులు తీరు మాత్రం మారలేదని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,

# జిల్లాలో ఉన్న పాకిస్థానీయులను ఈ
# నెలాఖరుకల్లా తిరిగి పంపించేయాలని నిర్ణయం

**కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 26:**కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్ పై అనేక ఆంక్షలు విధించిన నేపథ్యంలో భాగంగా దేశంలో ఉన్న పాకిస్థానీయులు ఏప్రియల్ నెలాఖరుకల్లా తిరిగి పంపించేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలియచేసారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఉన్న పాకిస్థానీయులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థానీయులకు ఇచ్చిన వీసాలను రద్దు చేసిన నేపథ్యంలో సాధారణ వీసాలపై వచ్చిన పాకిస్థానీయులు ఏప్రియల్ 27 కల్లా వైద్య వీసాలపై వచ్చినవారు ఏప్రియల్ 29 కల్లా దేశం విడిచి వెళ్లాలని స్పష్టం చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30 తర్వాత అట్టారీ సరిహద్దును మూసివేస్తున్న దృష్ట్యా జిల్లాలో పాకిస్థాన్ వీసాపై వొచ్చిన వారిని గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లను ఆదేశించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలియచేశారు.



# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు -సిఐ నాయక్





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 26.** ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్ హెచ్చరించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల ను అనుసరించి సిఐ నాయక్ గోపాలపురం ఎస్సై కే సతీష్ కుమార్ లు జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. 516 డి జాతీయ రహదారిపై మండలంలోని కరిచర్ల గూడెం గ్రామం వద్ద పోలీసులు వాహనాలను నిలిపి తనిఖీలు చేస్తున్నారు. అనుమానం గా ఉన్న వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. కార్లు, ఇతర వాహనాలు వాటిల్లో ఉండే వివిధ రకాల సంచులను సైతం పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ నాయక్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, చట్టాలను అతిక్రమించిన నిబంధన ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి దర్శించుకున్న అధికారులు




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 26::**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం ఏకశిలా విగ్రహం గర్భాలయం ప్రవేశ కలిగిన పురాతనమైన దేవాలయం లో ఇది ఒకటి జగన్మోహిని కేశవ %డ% గోపాల స్వామి వారి దేవస్థానంనకు కె. కోటేశ్వరరావు, ఎండోమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు,ఎం. జగదీశ్వరి, రాజమహేంద్ర వరం 1ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.అనంతరంఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ ఈ వో వి వెంకట రమణమూర్తి, స్వామి వారి చిత్ర పట్టం చరిత్ర కలిగిన పుస్తకం శేషవస్త్రం,తో సత్కరించారు.

# ఉగ్రవాదుల దాడి అమానుషం - ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం,పెన్ పవర్, ఏప్రిల్ 26.**పహాల్గంలో ఉగ్రవాదులు దాడి అమానుష్యమని గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ఉగ్రవాదులు దాడిని ఖండిస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డికార్ల సువర్ణ రాజు మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరు భారతదేశమని అటువంటి దేశంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడానికి ఇటువంటి దుర్మార్గపు కార్యక్రమాలను చేపడుతున్నారని ఆరోపించారు. ఇటువంటి సమయంలో ప్రజలంతా ఐక్యంగా ఉండి అటువంటి దుర్మార్గపు చర్యలను ఖండించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు కొయ్యలమూడి సుధారాణి, జనసేన నాయకులు మద్దాల కాశీ విశ్వనాథ సనారి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తీవ్రవాదులకు వ్యతిరేఖంగా అమలాపురంలో ముస్లింల నిరసన ప్రదర్శన

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, ఏప్రిల్ 26 :**ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో జుమ్మా నమాజ్ అనంతరం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ముష్కరుల తూటాలకు ప్రాణాలు వదిలిన అమాయక పర్యాటకులకు సంఘీభావంగా వారి ఆత్మకు శాంతి కలగాలని క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అమలాపురం పట్టణ మొల్ల ముస్తఫా మసీదు నుండి గడియార స్తంభం సెంటర్ వరకు, టెర్రరిజం నశించాలి ,హిందుస్థాన్ వర్ధిల్లాలి,భారత్ మాత కు జై అనే నినాదాలతో బాధాతప్తమైన హృదయాలతో భారీ శాంతిర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో వక్తలు మాట్లాడుతూ టెర్రరిజం ఒక కులానికి గాని మతానికి గాని చెందినది కాదని ఇలాంటివారు ఎవరైనా సరే క్షమించరాదని దీనిపై భారత ప్రభుత్వం బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ర్యాలీలో కోనసీమ జిల్లా మాజీవక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ ఖాదర్ ప్రముఖ న్యాయవాది అజం ,కో ఆప్షన్ సభ్యులు ఖాజా బాబు, మైనార్టీ నాయకులు ఎండ్ .అమీర్, కరీముల్లా ,మహమూద్ , ధని ,బాబ్జి ,మాలిమ్ ,యూసుఫ్, కర్రర్ హుస్సేన్ ,రజా హుస్సేన్,




మౌలానా అబ్దుల్ రజా ,, ఖాన్, వలి ,అమీర్ హంజా ,చిన్నారులు అమన్ ,కరీం ,ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు గారు ,పెద్ద సంఖ్యలో ముస్లింలందరూ పాల్గొని హిందూ ముస్లిం భాయి భాయి ,హిందూస్తాన్ జిందాబాద్ నినాదాలు చేశారు.

# ఎనిమిదవ సారి కూడా వాయిదా పడ్డ పీసా గ్రామసభ



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 26:** వై.రామవరం పీసా గ్రామసభ కోరం లేకపోవడంతో ఎనిమిదో సారి కూడా వాయిదా పడ్డాదని ఎన్నికల అధికారి పి ఏ ఓ ఎల్.రాంబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వై.రామవరంలో 498 మంది ఓటర్లు ఉన్నారని, శనివారం నిర్వహించిన పీసామ గ్రామసభకు 20 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారని కోరం లేకపోవడంతో ఎన్నికను వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. తదుపరి ఎన్నిక ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే బాపన్న దొర, ఈవో (పీ ఆర్ అండ్ ఆర్డి) శివకుమార్, వై. రామవరం సచివాలయం సిబ్బంది, కొందరు గ్రామస్తులు పాల్గొన్నారని తెలిపారు.

## పీసా గ్రామ సభ వాయిదాకు కారణాలు ఎన్నో?

- **చేతులు ఎత్తడమే అసలు కారణమా?**





**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 26:** మండల కేంద్రమైన వై.రామవరంలో పీసా గ్రామసభ, ఎన్నిక జరగకపోవడానికి పలు కారణాలు ఉన్నాయని ఓటర్లు అంటున్నారు. ఓటర్లు తమ అభిప్రాయాలను పెన్ పవర్ తో ఇలా పంచుకున్నారు. పిసా గ్రామసభ ఎన్నికలో ఉపాధ్యక్షుడు, కార్యదర్శులను మాత్రమే ఎన్నుకుంటారని తెలిపారు. పోటీలో నిలబడే వ్యక్తులు అధిక సంఖ్యలో ఉండడం, ఓటర్లపై జులుము ప్రదర్శిస్తున్నారనే పుకార్లు రావడం, ఓడిపోయిన వ్యక్తి తమపై ఏ విధంగా నైనా దాడి చేస్తారేమోనని భయాందోళనలో ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. విడవమంటే పాము కోపం, కరవమంటే కప్పకు కోపం అనే చందంగా పిసా ఎన్నికలో ఓటర్లు డోలాయమాన పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. గతంలో అధికారుల ఆదేశాల మేరకు సుమారు 150 మంది ఓటర్లు పైనే పిసా ఎన్నిక లకు హాజరైన ఎన్నిక జరగలేదని తెలిపారు. శనివారం వాయిదా పడ్డ ఎన్నిక ఎనిమిదవ సారి వాయిదా పడింది అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఓటర్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. చేతులు ఎత్తే పద్ధతే అసలు ఎన్నిక జరగకపోవడానికి కారణమని బహిరంగంగా ఓటర్లు విమర్శిస్తున్నారు. ఈ ఎన్నిక ఎప్పుడు జరుగుతుందో వేచి చూడవలసిన పరిస్థితే నని అధికారులు అంటున్నారు.

## గౌతమి విద్యార్థినిలను అభినందించిన చైర్పర్సన్ దుర్గారాణి



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 26:** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల నుంచి పట్టణంలోని శ్రీ గౌతమి మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టౌన్ ఫస్ట్ సాధించారు. 576 మార్కులతో సలా దీక్షిత మొదటి స్థానం సాధించగా 549 మార్కులతో నీలం వైష్ణవి ద్వితీయ స్థానం, 545 మార్కులతో వాసా సిరిలక్ష్మి తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శనివారం తన చాంబర్లో విద్యార్థినులను శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించి ప్రశంసించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వల్లూరి సూర్యలత, కె దుర్గాదేవి పాల్గొన్నారు.

## రూ 13. 86 లక్షల సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 26:**బాధిత కుటుంబాలకు ఎప్పుడూ టీడీపీ అండగా ఉంటుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. వివిధ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న పలువురి బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 13. 86 లక్షల రూపాయల చెక్కులను వారికి అందించారు. మండపేట పట్టణానికి చెందిన యర్రా మాసరమణి కు రూ.50,630/–లు, ముల్లు ఇందిర కు రూ.1,39,358/–లు, చల్లా అనంతలక్ష్మికు రూ.60.000/–లు, వంక రామకృష్ణకు రూ.30,166/–లు, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామానికి చెందిన కొత్తపల్లి ధనరాజుకు రూ.35,000/–లు, ఏడిద గ్రామానికి చెందిన దొమ్మేటి సాయి సుబ్రహ్మణ్యం కు రూ.51,600/–లు, రాయవరం మండలం, చెల్లూరు గ్రామానికి చెందిన దేవు లక్ష్మినారాయణ అయ్యప్ప కు రూ.2,37,100/–లు, కంచర్ల వీరవెంకట సత్యనారాయణకు రూ.43,000/–లు, రాయవరం గ్రామానికి చెందిన వాసంశెట్టి సూర్యకాంతం కు రూ.92,114/–లు, సోమేశ్వరం గ్రామానికి చెందిన పెంకే దీక్షిత్ కు రూ.42,000/–లు, కపిలేశ్వరపురం మండలం, అంగర గ్రామానికి చెందిన పెద్దింశెట్టి లక్ష్మణమూర్తికు రూ.1,10,788/–లు, కోరుమిల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి సత్యనారాయణ కు రూ.63,808/–లు, సుంకర సత్తిబాబు కు రూ.35,000/–లు, తాతపూడి గ్రామానికి చెందిన పిల్లెల్ల పనసయ్య కు రూ.43,727/–లు, మొసలి నాగేంద్ర కు రూ.1,60,000/–లు, పడమరఖండ్రిక గ్రామానికి చెందిన వనుం సుబ్బారావు కు రూ.38,000/–లు, కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన రేకడి సత్యమణి కు రూ.90,432/–లు, నాగిడి అప్పారావు కు రూ.18,584/–లు, నారాయణలంక గ్రామానికి చెందిన కుప్పాల నాగమణి కు రూ.44,786/–ల చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.ఆర్.కె.పరమహంస, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పుత్సల శ్రీను, మచ్చా నాగు, గడి రాంబాబు, చంద్రు రాజు, దేవు శ్రీను, మోరంపూడి రాజ్ కుమార్, వెలుగుబంటి వీరభద్రం, పెందుర్తి ప్రదీప్, ముమ్మిడివరపు నారాయణ, గుడాల కోటబాబు తదితరులు పాల్గొన్నారు.

## భర్త మరణిస్తే పింఛన్కు భార్య అర్హురాలే

**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 26 :** భర్త పింఛను తీసుకుంటూ మరణిస్తే దానికి భార్య అర్హురాలేనని ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఒకటి డిసెంబర్ 2023 నుండి 31 అక్టోబర్ 2024 వరకు పెన్షన్ తీసుకుంటున్న పురుషులు మరణిస్తే అర్హులైన భార్యలకు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 58 మంది అర్హులు ఉన్నారని, సంబంధిత సచివాలయాలలో లిస్ట్ లు ఉన్నాయని తెలిపారు. అర్హులైన వారందరూ భర్త మరణ ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ ఇతర పత్రాలతో ఏప్రిల్ 30 తేదీలోగా సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

## మహిళల ఉపాధికి కూటమి ప్రభుత్వం కృషి-వాసంశెట్టి





**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 26:**రాష్ట్రంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. శనివారం మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను వాసంశెట్టి సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభి వృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. నియోజక వర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఉంటుందన్నారు.శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉంటుందని పేర్కొన్నారు.కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు తప్పకుండా హాజరు కావాలని సూచించారు.శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని,కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు,ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు . అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి బట్టలు కుట్టడానికి ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా మంత్రి సుభాష్ చర్యలు తీసుకుంటారన్నారు.రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్,ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏడాదికి సుమారు 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. అనంతరం గొల్లపాలెం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ఈ పథకం లక్ష్యం అని గుర్తు చేశారు.మహిళలక కుట్టు మిషన్ శిక్షణ ఎంతో ఉపయుక్తం అవుతుందన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమ ప్రారంభానికి కాశ్మీర్ పహల్గాం లో పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ రెండు నిమిషాలు మౌనం వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాంబాబు, గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక, టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి,దేగల సతీష్, పోతుల గనిరాజు,కూటమి నాయకులు, కోకా హరి,అంగర కృష్ణ,అంగర శ్రీను,పుష్ప,తాతబ్బాయి,పెంకే అప్పారావు, శేషారావు,అర్జునరావు, కార్యదర్శి కె.వి.రవి.ప్రసాద్,శ్రావణి,శివ అధికారులు,కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో మూడు తాటాకిళ్ళు దగ్ధం



**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే**

**కోరుకొండ, పెన్ పవర్, ఏఫ్రియల్ 26 :** మండలంలోని పశ్చిమగోనగూడెం శెట్టిబలిజపేటలో శనివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు తాటాకిళ్ళు దగ్ధమయ్యాయి.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్లి టేకిమూడి మహాలక్ష్మి ,వనుం నాగు,వనుం శ్రీను , అద్దెకు ఉంటున్న కుటుంబాన్ని పరామర్శించారు.అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోవడంతో ఎమ్మెల్యే బలరామకృష్ణ తక్షణ సాయంగా కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున నాలుగు కుటుంబాలు వారికి నలభై వేల రూపాయలు అందజేశారు.అదేవిధంగా జనసేన పార్టీ నాసేవ కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాలకు దుప్పట్లు, దుస్తులు అందజేశారు.ఇళ్ళు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం, ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ద్వారా రుణం ఇప్పిస్తానని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు ఉన్నారు.

## ఒడలరేవు గ్రామ ప్రజల డిమాండ్స్ పరిష్కరించాలి-సిపిఎం డిమాండ్

**అల్లవరం, పెన్ పవర్,ఏప్రిల్ 26:**ఒడలరేవు గ్రామ ప్రజలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు గ్రామాల అభివృద్ధి చేయాలను కోరుతూ ఓ ఎన్ జి సి సంస్థ వద్ద ధర్నా సిభిరాన్ని ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ మరియు పశ్చిమాల శివకుమార్ గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలు చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావాన్ని తెలియజేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓఎన్ జి సీ సంస్థ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా ఒడలరేవు ఓ ఎన్ జి సి సంస్థ ద్వారా కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ గ్రామాన్ని అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని గ్రామంలో రోడ్లు మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యత ఓఎన్ జిసి సంస్థపై ఉందని అంతేకాకుండా స్థానికులకు యువతకు 70% ఓ.ఎన్.జి.సి సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో %శీఅస్త్రష% సైట్ ప్రారంభం దశలో గ్రామాలకు కొన్ని హామీలు ఇచ్చారని హామీలు ఇప్పటికీ అమలు కాలేదు అని దీన్ని రాజకీయ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే వాళ్ల వ్యక్తిగతంగా లబ్ధి పొందడం తప్ప గ్రామాన్ని అభివృద్ధి చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఓ ఎన్ జి సి సంస్థతో మాట్లాడి గ్రామములో మౌలిక వసతులు సి సి రోడ్లు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు చేస్తున్న ఉద్యమానికి ఎల్లవేళలా సహాయ సహకార అందిస్తామని అన్నారు.

ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పి శివ గ్రామస్తులు నాతి లెనిన్ బాబు, కొప్పాడి రామకృష్ణ, పొన్నమండ యేసుబాబు, కొల్లాటి శ్రీను, ఇలింగి శ్రీను, పెమ్మని వెంకటరామారావు, గుబ్బల నాగేశ్వరరావు తదితరులు పాల్గోన్నారు



## ఐదు బుధవారాల కేశవ స్వామిని దర్శించుకున్న సివిల్ కోర్ట్ జడ్జి కె. శోభారాణి

- **కేశవ స్వామికి విరాళం అందించిన భక్తులు.**







**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 26:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం లో వేయించేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం శని వారం వేకువ జామున స్వామి వారి మేలుకొలుపు సేవ, విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామచార్యులు, అత్యంత వైభవ నిర్వహించారు. బెంగళూరు మహా నగరానికి చెందిన శ్రీ దేసు శ్రీనివాసు, వాసంతి, దంపతులు అన్నదాన పథకానికి 5,116 రూ, విరాళం అందించారు. నందికొట్కూరు ప్రిన్సిపాల్ సివిల్ కోర్టు జడ్జి కె .శోభారాణి దంపతులు,అర్చక స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ వేద పండితుల అవధాని, వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ ఈ వో వి వెంకట రమణమూర్తి స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## పోతునూరు గ్రామ చిన్నారికి గిన్నిస్ బుక్ లో స్థానం



**చింతలపూడి,పెన్ పవర్, ఏప్రిల్:26:**పోతునూరు గ్రామానికి చెందిన షేక్ మదర్ సాహెబ్ హుస్సేన్ బి దంపతుల కుమార్తె షేక్ రిబ్కాకు గిన్నిస్ బుక్ లో స్థానం లభించింది. 2024 డిసెంబర్లో 18 దేశాలకు చెందిన 1046 మంది విద్యార్థుల ఆన్లైన్ సంగీత ప్రదర్శనలో ఉత్తమ కీబోర్డ్ ప్రదర్శనకు గాను షేక్ రిబ్కాకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం లభించింది,విజయవాడ మెట్రోపాలిటన్ చర్చిలో జరిగిన ఒక కార్యక్రమంలో చిన్నారికి మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు, పలువురు చిన్నారిని ప్రశంసించారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు సిఐ వి. కృష్ణబాబు



**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:26:**వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు వాహనాలను నడుపుతున్న మైనర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సూచించిన సీఐ వి.కృష్ణబాబు వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన సిఐ కృష్ణబాబు.

## ఉగ్రవాదం నశించాలి మానవత్వం వర్ధిల్లాలి



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:26:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పహల్గాములో జరిగిన అమానుష ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, ఉగ్రవాదం నశించాలి - మానవత్వం వర్ధిల్లాలని అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం వ్యక్తం చేసి,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటనలో అమాయక పర్యాటకులు 26 మంది ప్రాణాలు కోల్పోవడం మనస్సు కలిసి వేసిందని, ఇది కేవలం వ్యక్తులపై దాడి కాదని, యావత్తు భారత ప్రజాస్వామ్య విలువలపై దాడిగా భావిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా భారత ప్రభుత్వం, ప్రజలు శాంతి ఐక్యముతో కృషి చేయాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యన్.జె.కే.నరేంద్ర కుమార్ తెలియజేశారు, కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్,డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, శ్రీ.వి. మదన్మోహన్ డాక్టర్ డి .దేవానందం, శ్రీ.బి శ్రీనివాసరావు, డాక్టర్.అంజాద్ అలీ, డాక్టర్.జి శ్రీనివాస్, డాక్టర్ బి సరస్వతి, డాక్టర్ బి లవకుశ, డాక్టర్ ఏ సంతోష్, టి. గోపి, నాన్ టీచింగ్ ఆదినారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవం మేడే ను విజయవంతం చేయండి



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:26** ఏపీ ఆర్ సి ఎస్ ఉద్యోగాలు తొలగింపు కాంట్రాక్టు కార్మిక వ్యవస్థకు నిరసనగా ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినమైన 139 వ మే డే ను విజయవంత చేయాలి ఎనిమిది గంటల పని కోసం పోరాడుతూ హే మార్కెట్ వద్ద సమావేశమై తమ వేడి నెత్తురులను ఎర్ర జెండాగా ఎగరవేసి విజయం సాధించారు దాన్ని 139వ సంవత్సరాలుగా మనం మే డే పోరాట దినంగా జరుపుకుంటున్న%శీ% ఎనిమిది గంటల పని ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటల వినోదం అంటూ మేడే పోరాట స్ఫూర్తిని ప్రపంచమంతా చాటి చెబుతున్నాం,కగార్ దాడులను ఆపి ఆదివాసులను రక్షించాలని మే డే సందర్భంగా డిమాండ్ చేస్తూ ఎర్రజెండా ఎగరవేస్తం ఫ్యాక్టరీలోను కార్మిక బస్తీలోనూ గ్రామాల్లోనూ సభలు సమావేశాలతో మే డే పోరాట స్ఫూర్తిని పంచుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని పిలుపునిద్దాం ఈ పోరాటాల అన్నిటిలో కలిపి నడుస్తున్న ఏఐఎఫ్ టు యు నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో కార్మికుల కోసమే కాదు కార్మిక కర్షక రాజ్యం ఏర్పడాలని నినతిస్తుంది 1923లో చెన్నైలో మొదటిసారి మే డే జరిగింది మొదలు సోలాపూర్ కమ్యూని స్థాపించి చరిత్రను చాటింది, తన శ్రామిక వర్గ అంతర్జాతీయతను చాటుతూ విప్లవ కార్మిక సంఘాల ఐక్యతను కాంక్షిస్తుంది దీనిని మేడే దినంగా చాటుతూ కదలి రావాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తుంది డిమాండ్స్

కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులను కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని నాలుగు కార్మిక కోడ్లను రద్దుచేసి 44 కోడ్లుగా కొనసాగించాలి భవన రవాణా రంగా కార్మికుల సమస్యలతో పాటు అసంఘటితకరంగా కార్మిక సమస్యలన్నీ పరిశీలించాలి మే 20వ తారీకున జరిగే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం డిమాండ్ చేస్తుంది,ఈ సందర్భంగా మే డే సంబంధించిన కరపత్రాన్ని లింగగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం పది గంటలకు ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా కార్యదర్శి భాస్కర్ చేతుల మీదుగా కరపత్రాన్ని పార్టీ కార్యకర్తలు సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ కార్యదర్శి బాబురావు బత్తుల జిల్లా కమిటీ సభ్యులు కొండా రాము పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి మహిళా నాయకురాలు భూమక్క కుర్రాజులు మేడే వెంకటేష్ రమేష్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం పేరు చెప్పాలంటే హడలిపోయేలా చర్యలు తీసుకోవాలి




**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 26:**ఉగ్రవాదం పేరు చెప్పాలంటేనే హడలి పోయేలా టెర్రరిస్ట్ లకు భారత ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలని మండపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేమగిరి నూకరాజు, ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు నరాల రమేష్ లు అన్నారు. మండపేట ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుకు రెడ్డి ఉమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీ లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సోదరులతో కొవ్వొత్తులతో శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతా కు జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం నూకరాజు, రమేష్ లు మాట్లాడుతూ మన అనుకునే వారికి చిన్న గాయం తగిలితేనే తట్టుకోలేమని, అలాంటిది పహల్గావ్ లో ఉగ్రవాదులు కళ్ళ ముందే కుటుంబ సభ్యులను కాల్చి చంపారంటే ఆ బాధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చుని పేర్కొన్నారు. జరిగిన ఉగ్రదాడిని జర్నలిస్ట్ సంఘాల తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . దీనిపై భారత ప్రభుత్వం సముచిత రీతిలో ఉగ్రవాదులకు బుద్ధి చెబుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఏసిటి స్వామి, ఆర్.టి.వి మాండ్రు ప్రసాద్ చౌదరి, ఎం న్యూస్ యన్నన సూర్య ప్రకాష్, ఈనాడు పవన్, వీబీసీ గుడ్ల రవీంద్ర, ఈనాడు జాయిన సాయి సత్యనారాయణ, ఏసీటీ గనిశెట్టి సూరిబాబు, పెన్ పవర్ వనపర్తి శ్రీనివాస్, ఏబీ 7 న్యూస్ అర్జున్, 180 భారత్ శివ కుమార్, వీబీసీ కిరణ్, ఆంధ్రప్రభ కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముప్పిడిని పరామర్శించిన నామా కొండబాబు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 26:**కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విజయవాడలోని ఆయుష్ హాస్పటల్లో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో తాడిపూడి గ్రామానికి చెందిన నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) చికిత్స పొందుతున్న ఎమ్మెల్యేని పరామర్శించడం జరిగింది.

# నిషేదకాల భృతి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే




● జేసీ రాహుల్ మీనా

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :**మత్స్యకార సేవలో కార్యక్రమం ద్వారా జిల్లాలో 24,769 మంది అర్హులైన లబ్దిదారుల ఖాతాలకు ఒక్కొక్కరికీ 20 వేల రూపాయల వంతున 49.54 కోట్ల సముద్ర వేట నిషేదకాల భృతిని నేరుగా వారి ఖాతాలకే జమ చేయడం జరిగిందని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి జూన్ 14 వరకూ రెండు నెలల సముద్ర వేట నిషేధకాలానికి మత్సకారులకు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయల చొప్పున అందిస్తున్న జీవన భృతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్విహించారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు హాజరై 24,769 మంది లబ్దిదారులకు 49,43,80,000 రూపాయల మొత్తాన్ని పంపిణీ చేస్తూ మెగాచెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఇన్జార్జి కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ బంగాళాఖాతంలో వివిధ రకాల చేపల జాతులు ఏప్రియల్ నుండి జూన్ వరకు గల కాలంలో గుడ్లు, పిల్లలను పెట్టి సంతతివృద్ధి చేసుకునే బ్రీడింగ్ కాలమని, అందుకే ఏటా ఏప్రియల్-15 నుండి జూన్-14 వరకూ రెండు నెలల పాటు ప్రభుత్వం సముద్ర చేపల వేట నిషేదాన్ని అమలు చేస్తోందన్నారు. వేట నిషేధాన్ని సక్రమంగా అమలు చేయడం ద్వారా సముద్ర మత్స్య సంపద పెంపొంది మత్స్యకారులకు మిలిగిన సంవత్సరమంతా మంచి జీవనోపాధి లభిస్తుందన్నారు. సముద్ర వేట నిషేధ రెండు నెలల కాలంలో జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం 10 వేల రూపాయల నుండి 20 వేలకు పెంచి అందిస్తోందని, ఈ మొత్తాలు నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమ అవుతాయని ఆయన తెలిపారు.మత్స్య సంపద వృద్ధి, తద్వారా మెరుగైన జీవనోపాధులను కల్పించే సముద్ర చేపల వేట నిషేధాన్ని మత్స్యకారులు తప్పని సరిగా పాటించాలని కోరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఇచ్చిన మాటప్రకారం మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సముద్రవేట నిషేద కాలానికి ఇచ్చే జీవనభృతిని 10 వేలు నుండి 20 వేల రూపాయలకు పెంచి అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి మత్స్యకారులందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో 1,29,185 మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార సేవలో పథకం ద్వారా 258 కోట్లు మొత్తాన్ని పంపిణీ చేస్తోందని, ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో 24,769 మంది లబ్దిదారులకు 49.44 కోట్లు అందిస్తోందన్నారు.విద్యుత్ యూనిట్ల వినియోగం, నాలుగు చక్రాల వాహనం ఉండటం వంటి సాంకేతిక కారణాల వల్ల జిల్లాలో 991 మందికి ఈ సహాయం అందలేదని, వీరిలో అర్హత ఉన్నవారికి కూడా సహాయం అందించేందుకు కృషిచేస్తామన్నారు. సముద్ర వేట మత్స్యకారులతో పాటు, ఇన్ లాండ్ మత్స్యకారుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మత్స్యకారులకు దక్కకుండా చేపల చెరువులు వేలం వేసేందుకు గత ప్రభుత్వం జారీ చేసిన 217 జీవోను రద్దు చేసిందని తెలిపారు. మత్స్యకారులకు ఏమి కావాలో తెలుసుకుని అవి అందిస్తోందని, కష్టకాలంలో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ మత్స్యకారుల విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రతలు పట్టించుకుంటున్న కూటమి ప్రభుత్వానికి మత్స్యకారులు వెన్నంటి ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు బలసాడి రంగారావు, మత్స్యకార సంఘాల నేతలు మాట్లాడుతూ జీవనభృతిని రేషన్ కార్డు ఆధరంగా పరిగణించడం వల్ల్ కార్డులు లేని అర్హులకు అందడం లేదని, ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకుని మంజూరు చేయాలని కోరారు. సబ్సిడీపై ఇచ్చే డీజిల్ పరిమాణాన్ని 2 వేల లీటర్లకు పెంచాలని, తక్కవ ధరలో బయోడీజిల్ సరఫరా చేయాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో అతిధులు, సభికులు శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి మత్స్యకార సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించి చేసిన ప్రసంగాన్ని లైవ్ ప్రసారం ద్వారా తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి వి.కృష్ణారావు, క్షేత్రాధికారులు, మత్స్యకార సొసైటీల నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ మార్గదర్శి సొంగా రోషన్ కుమార్





**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:26:**మండల టీడీపీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి సారధ్యంలో నియోజకవర్గ యస్ సి సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విదేశీ పర్యటన లండన్ నుంచి నియోజకవర్గానికి విచ్చేసిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ని కలసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించిన రైతు అధ్యక్షులు బొల్లిన పుల్లారావు,ప్రసాద్,మండల యస్ సి సెల్ అధ్యక్షులు నందీపాము నాగేశ్వరరావు,టౌన్ యస్ సి సెల్ అధ్యక్షులు కర్లపూడి రాజరత్నం,టౌన్ ఉపాధ్యక్షులు పొదిల రాయప్ప,పొదిల సౌరి, బుల్లా రవి కుమార్, విస్సంపల్లి సురేష్,పంతం ప్రసాద్,పొదిల జేమ్స్,గాలంకి కుటుంబరావు,పచ్చిగోళ్ల పండు, సరయ్య,డోలా జోజి నియోజకవర్గ కూటమి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకార భరోసా పథకం రెట్టింపు భృతి మాప్రభుత్వం ఘనత- ఎంపీ సానా సతీష్ బాబు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :**ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో ప్రజా సంక్షేమకార్యక్రమముకు నాంది పలికిందని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. గంగపుత్రులకు ప్రతి ఏటా 2 నెలలు పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్య కార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతి ని రెట్టింపు చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకొంటూ సీఎం చంద్రబాబు రూ. 10,000 నుండి 20,000 లకు పెంచిన భృతినీ రాష్ట్ర వ్యాప్తం గా మొత్తం 258.356 కోట్ల రూపాయలను 1,29,178 మంది లబ్దిదారులకు అందజేశారు అని అన్నారు.ఇందులో కాకినాడ జిల్లా లో 4451 బోట్లు, 24762 మంది లబ్ధిదారులకు 49.504 కోట్లు నేడు స్వయంగా డిబిటి ద్వారా అందించారని అన్నారు.ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వం పేద మత్సకారులకొరకు చేపట్టిన ఒక మహత్తర కార్యక్రమం అని వేట నిషేధ కాలంలో దీని ద్వారా మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందుతుందని. ముఖ్యంగా వారి జీవనోపాధిని నిలబెట్టేందుకు ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు.గత ప్రభుత్వ అనాలోచిత అప్పులు వల్ల మన రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నా నారా చంద్రబాబు నాయుడు యొక్క మేధోశక్తితో సంపద సృష్టిస్తూ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా పూర్తిచేయడం మా ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధికి నిదర్శనం అని ఎంపీ సానా సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.



# క్వాంటమ్ సైన్స్ టెక్నాలజీ అనే అంశంపై జేఎన్టీ యుకె లో అవగాహన సదస్సు




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :**జెఎన్టియుకె ప్రాంగణంలో యుసీఈకె కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో అలుమ్ని ఆడిటోరియం నందు క్వాంటమ్ ఎకో సిస్టమ్స్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటిసిఐ) నేషనల్ క్వాంటమ్ మిషన్ (ఎన్ క్యూఎం) ల సంయుక్త సహకారంతో "క్వాంటమ్ సైన్స్ టెక్నాలజీ" అనే అంశంపై జేఎన్టీ యుకె అనుబంధ కళాశాలలు, వివిధ రాష్ట్రాలలోని ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు రెండు రోజుల పాటు అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.కె. సుధామూర్తి ముఖ్య అతిధి గాను క్యూఇటిసిఐ ఫౌండర్ సిఇఓ రీనా దయాల్ గౌరవ అతిథిగా విచ్చేయగా ఉపకులపతి సిఎస్ ఆర్ కె ప్రసాద్ , యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎస్. మోహన రావు వేదికను అలంకరించారు. సదస్సుకు జేఎన్టీయూకె ఐక్యూఇసి ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్,యుసిఇకె సిఎస్ విభాగం ప్రొఫెసర్ డా.ఎల్. సుమలత తో ఆర్డినేటర్లుగా వ్యవహరించి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.కె. సుధామూర్తి మాట్లాడుతూ అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దేందుకు,నూతన ఆవిష్కరణలకు వేదికగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు సిఎం చంద్రబాబునాయుడు రతన్ టాటా ఇన్నోవేషన్ క్లబ్ ప్రారంభించడం జరిగిందన్నారు.అమరావతి కేంద్రం గా ఏర్పాటైన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలైన అనంతపురం, తిరుపతి, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం నగరాలలో ప్రముఖ పరిశ్రమలు స్పోక్స్ హబ్ గా వ్యవహరిస్తాయన్నారు.క్వాంటం అల్గారిథమ్ ట్రేడింగ్ స్ట్రాటజీలు రిస్క్ అస్సెస్మెంట్,పోర్ట్ ఫోలియో మేనేజ్మెంట్ ను ఆప్టిమైజ్ చేయడం ద్వారా ఆర్థిక మార్కెట్లలో గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందన్నారు. వాతావరణ నమూనాల మెరుగుపరచడంతో పాటు వాతావరణ మార్పులను బట్టి మెరుగైన ఉపశమన, అనుసరణ వ్యూహాల అభివృద్ధిలో కూడా ఇది సహాయపడుతుందన్నారు. క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీతో కమ్యూనికేషన్, గణన, సెన్సింగ్ అనేక ఇతర రంగాలలో విప్లవాత్మకమైన మార్పులతో భవిష్యత్తును మరింత మెరుగు పరుస్తుందన్నారు.క్వాంటమ్ టెక్నాలజీకి ప్రాధాన్యతనిచ్చేందుకు ఎన్ ఈ పి2020కు అనుగుణంగా సాంప్రదాయ డిగ్రీ కోర్సులను హోదా ప్రొఫెషనల్ కోర్సులుగా రూపకల్పన చేసి క్వాంటం కంప్యూటింగ్, ఏఐ,ఎంఎల్ పాఠ్యాంశాలు ఉండేలా నూతన పాఠ్య ప్రణాళికను రూపొందిస్తామన్నారు. క్యూ ఈ టి సి ఐ ఫౌండర్ రీనా దయాల్ మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా క్వాంటమ్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా వా స్తవ ప్రపంచంలో ముందున్న అవకాశాల గురించి నిపుణులు అవగాహన కల్పించడంతో పాటు కమ్ అనుభవాలను పంచుకుం టారన్నారు. పరిశోదనను వేగవంతం చేయడానికి క్వాంటం టెక్నాలజీని స్వీకరించడానికి వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పర్చడానికి, పర్యావరణ వ్యవస్థ లు మద్దతుగా త్వాంటమ్ ఎకోసిస్టమ్స్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పనిచేస్తుందన్నారు. విద్య పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు క్యూ ఈ టి సి ఐ కృషి చేయడంతో పాటు పాఠ్యాంశాలు రూపొందించడంలో సహకారాన్ని పెంపొందించడం ఎం ఎస్ ఎం ఈ లకు మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. మెషిన్ లెర్నింగ్ ఇన్నోవేషన్లను వేగవంతం చేయడానికి క్వాంటం కంప్యూటింగ్ వినియోగించడం ఆప్టిమైజింగ్ సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలను మరింత పెంచవచ్చని అన్నారు. అమృతమైన పురోగలని సాధిస్తుందన్నారు. జేఎన్టీయూకే విసి సి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక కాలంలో క్వాంటం సైన్స్ టెక్నాలజీ రంగం అద్భుతమైన పురోగతిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- జనసేన పార్టీ 21 పార్టీ అధ్యక్షులు మండపాక



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :**పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జనసేన పార్టీ 21 డివిజన్ అధ్యక్షులు మండపాక దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక జగన్నాధపురం 21 డివిజన్ ఆకాశపు వారి వీధి నున్న గొప్పల వారి వీధి లో స్థ ఎం ఎస్ ఎన్ చారిటీస్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.దీనిలో భాగంగా ప్రతీ ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లి తండ్రులకు విజ్ఞప్తి చేశారు. అమ్మకు వందనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు,కంప్యూటర్ విద్య, వ్యాయామవిద్య, మంచి యూనిఫామ్, షూస్,బ్యాగ్ తో పాటు నోట్ బుక్స్ ఇస్తున్నామని, తమ ప్రభుత్వం వచ్చాక స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాలల్ని ఎంతో అభివృద్ధి చేసామని,విద్యార్థులకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్,కొత్త మెనూ తో మంచి మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో అందించనున్నామని తెలిపారు. సుశిక్షితులైన నిపుణులైన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో వున్నారని, త్వరలోనే డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులను నియమిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో 21వ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ పి శేషగిరిరావు, ఎం.ఎస్.ఎన్ చారిటీస్ పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యభిచార గృహంపై పోలీసులు దాడి



**గోకవరం, పెన్ పవర్, ఏప్రియల్ 26 :** తమకు అందిన సమాచారంతో శుక్రవారం ఎస్సై వివిఎస్వీ పవన్ కుమార్ తమ సిబ్బందితో గోకవరం శివారు మురళీనగర్ లో వ్యభిచార గృహంపై దాడిచేసి నిర్వాహకురాలితో పాటు ముగ్గురు విటులు, ఇద్దరు విటురాళ్ళను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారం అందిస్తే దాడిచేసి కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

## జగ్గంపేటలో పోలీసులు విస్తృత తనిఖీలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పార్శిల్ కౌంటర్లలో అణువనువు క్షుణ్ణంగా పరిశీలించి పలు అంశాలపై పార్శిల్ కౌంటర్ల వారితో మాట్లాడారు. అనుమానిత పార్శిళ్లు వస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో ప్రయాణీకుల బ్యాగులు తనిఖీలు చేశారు. లాడ్జిలను గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు లాడ్జిల్లో నిర్వహించరాదని వివరించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన పోలీసు కుటుంబాల విద్యార్థులకు సత్కారాలు



**పెనుమంత్ర, పెన్ పవర్,ఏప్రియల్ -26:**పెనుగొండ పోలీసు సర్కిల్ లో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు కుటుంబాల విద్యార్థులను పెనుగొండ సర్కిల్ పోలీస్ స్టేషన్ లో సీఐ విజయకుమార్ ఘనంగా సత్కరించారు. పెనుమంత్ర పోలీసు స్టేషన్ పోలీసు సిబ్బంది చెల్లబోయిన ప్రభాకరరావు హెూంగార్డు-(604) కుమార్తె చెల్లబోయిన ప్రణీత 589/600 మార్కులు, పెనుగొండ పోలీసు స్టేషన్ పోలీసు సిబ్బంది ఏ ఆర్ -(854) చుక్కా నరేంద్ర కుమారుడు పవన్ వెంకట మణికిరణ్ కు 563/600 మార్కులు సాధించారు. వీరిని పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయకుమార్, పెనుగొండ ఎస్ఐ కే.గంగాధరరావు, పెనుమంత్ర ఎస్ఐ కే.స్వామి, ఆచంట ఎస్ఐ కే.వి. రమణలు వారిని శాలువాతో సత్కరించి, అబినందించి మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులంతా బాగా చదివి ఉన్నత స్థాయి విద్యా కుసుమాలుగా రాణించాలని ఆశీర్వదించారు.

# జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**పెనుమంత్ర,పెన్ పవర్, ఏప్రిల్-26:**పెనుగుండ మండలం వడలి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారి జాతర, తీర్థ మహెూత్సవాళ్ళో భాగంగా వడలి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ శనివారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం పితాని మాట్లాడుతూ జనసేన నాయకులు అమ్మవారి తీర్థ మహెూత్సవంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తలకు, ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం జనసేన నాయకులు జనసేన పార్టీ ఉమ్మడి పగో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు తోట సురేంద్ర, తణుకు జనసేన నాయకులు అణుకుల రమేష్, చిరంజీవి పశ్చిమ గోదావరి జిల్లా యువత అధ్యక్షులు కోపల్లి శ్రీనివాస్, పెనుమంత్ర తెలుగుదేశం నాయకులు వరికూటి సాయి కిషోర్,జనసేన ఉమ్మడి పగో జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య, ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్, జనసేన పార్టీ పెనుగుండ మండలం మాజీ అధ్యక్షులు కంబాల బాబులు, జనసేన నాయకులు, జాతీయ కాపు సంఘం ఆచంట నియోజకవర్గం అధ్యక్షులు మండెల శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు దార్లంక మారుతీ, కాపు జేఏసీ ఆచంట నియోజకవర్గం అధ్యక్షులు లక్కు వర్మ, జనసేన పార్టీ వల్లూరు గ్రామ అధ్యక్షులు కడిమి ఉమామహేశ్వరస్వామి, ఆచంట వేమవరం గ్రామ అధ్యక్షులు గుత్తుల శేఖర్, నాయకులు జెట్టి వినోద్ రాయల్, దూది రాజు, తోట సాయి బాబా మరియు వడలి గ్రామ జనసేన నాయుకులు, కార్యకర్తలు, మెగా ఫ్యామిలీ అభిమానులు మొదలగువారు పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపాలి.



ప్రజా సమస్యలు ఎమ్మెల్యేకు వివరిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి ర



**టి నరసాపురం, పెన్ పవర్, ఏప్రియల్ 26:** పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కు శ్రీ మద్ది ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందించిన కొండపల్లి రవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలపై వెంటనే స్పందించి తగు పరిష్కారం చూపాలి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి

తెలిపారు. శనివారం పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజుని బర్రింకలపాడు వారి క్యాంపు కార్యాలయంలో కలిసి మండలంలోని సమస్యలు వివరించారు .ముఖ్యంగా మండల కేంద్రం టి నర్సాపురం బస్టాండ్ ప్రాంతంలో ఎర్రచెరువులో సుమారు 400మంది నిరుపేద కుటుంబాలు నివాసం వుంటున్నాయని, వర్షాకాలంలో పైనుంచి వచ్చే వరదలు వలన ఈ చెరువులోకి బారిగా వరద నీరు చేరి అర్ధరాత్రి సమయంలో ముంపునకు గురై సర్వం కోల్పోయి నిరాశ్రయులై వరదనీరు తగ్గేవరకు బస్టాండ్ మరియు ప్రభుత్వ బడులలో ప్రజలు నివాసం వుంటున్నారన్నారు .దీనిమీద ఇంతవరకు ఎంతమంది నాయకులు వచ్చిన వీళ్ళ బాధలు పట్టించుకోలేదన్నారు .సమస్యపై దృష్టి పెట్టి చెరువులో పూడికతీత ,మెట్టగూడెం రోడ్లో హై లెవల్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని కోరడం జరిగిందన్నారు .అదేవిధంగా మండలంలో కూటమి నాయకులు ఐక్యతగా వుండేటట్లు చొరవ తీసుకుని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ నాయకత్వంలో మండలంలో అన్ని ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని ఆ దిశగా మీరు కృషి చేసి మండలంపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని కోరడం జరిగిందన్నారు. ఆ మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ మండలాల అభివృద్ధి విషయంలో మరియు కూటమి అభివృద్ధి విషయంలో నిరంతరం కృషిచేస్తానని ఏ సమస్య వున్నా అర్థరాత్రి అయినా తన దగ్గరకు వచ్చినా,సమాచారం అందించిన తాను అందుబాటులోకి వచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# 30 లీటర్ల నాటుసారాతో వ్యక్తి అరెస్ట్...

**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్ 26:** అడ్డతీగల మండలం రాయపల్లి గ్రామంలో శనివారం ముందస్తు సమాచారం మేరకు 30 లీటర్ల నాటు సారా తో ఒక వ్యక్తిని అడ్డతీగల సీఐ బి. నరసింహామూర్తి ఆధ్వర్యంలో దుచర్తి పోలీసులు అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం అడ్డతీగల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా అతనికి రిమాండ్ విధించినట్లు దుచర్తి ఎస్సై వెంకయ్య తెలిపారు.



# పెహల్గామ్ ఉగ్రవాదులు దాడిలో అసువులుబాసిన వారికీ నివాళి




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :**పెహల్గామ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పిలుపు మేరకు కోప్పవరం జంక్షన్ క్యాంపు కార్యాలయంలో సంతాపసభ నిర్వహించి అసువులుబాసిన వారికీ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వర్లు, బిజేపీ నాయకులు కర్రి సత్యన్నారాయణ రాజు, క్యాంప్ కార్యాలయం పిఆర్వో మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఇది ఒక పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ధీటుగా జవాబు ఇవ్వాలని కోరుకున్నారు. అలాగే 26 మంది మృతుల స్మృతిలో 26 మొక్కలు నాటాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు.ఈ సందర్బంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2"నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ ఆరిగెల శ్రీనివాస్ (బున్ని ) సానా సతీష్ బాబు ఫౌండేషన్ చెర్మెన్ తలాటం హరీష్,చింతపల్లి అర్జున్,బోళ్ల కృష్ణమోహన్, చక్రదరరావు, నాగిరెడ్డి బుజ్జి, రామునాయుడు, దుర్గాప్రసాద్,దొరబాబు, అనిల్,నాని, బర్ల శ్రీనివాస్,శేషు,కోటిపల్లి సతీష్,వాసు,కె.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి కలచివేసింది

మాజీ మేయర్ సుంకర పావని



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం తనను కలిచివేసిందని మాజీ మేయర్, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా సుంకర పావని అభివర్ణించారు.

కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదని సుంకర పావని స్పష్టం చేశారు.పహల్గాం ఘటనను సీరియస్ గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని, పహల్గాం ఘటన దురదృష్టకరమని, ఉగ్రమూకల దాడిలో చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తు మృతుల కుటుంబాలకు పావని ప్రగాఢ సంతాపం తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం కార్యక్రమంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన గవర్నమెంట్ హైస్కూల్ జగ్గంపేట విద్యార్థి అన్నం దేవుల శామ్యూల్ రాజుకి 600కు 579 మార్కులు, జిల్లా పరిషత్ హైస్కూల్ రాజపూడి విద్యార్థిని దేగల సుబ్బలక్ష్మికి 600కు 570 మార్కులు, రాజపూడి హైస్కూల్ విద్యార్థిని పైలా కావ్య శ్రీ కి 600కు 568 మార్కులు, జిల్లా పరిషత్ హైస్కూల్ మామిడాడ విద్యార్థిని గౌతమి జ్యోత్స్న 566 మార్కులు సాధించారు. వీరందరినీ జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

## గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయానికి కంబాల లక్ష రూపాయలు విరాళం



**గోకవరం , పెన్ పవర్,ఏప్రిల్ 26:** గోకవరం గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయానికి రంగులు వేయించడానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని శనివారం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయానికి రంగులు వేయించడానికి 4 లక్షల 50 వేల రూపాయలు ఖర్చవుతుందన్నారు. ఆలయానికి రంగులకు అయ్యే ఖర్చు మొత్తం తానే ఇస్తానని గతంలో హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయలను శనివారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, గుబ్బాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు, వైస్ చైర్మన్ సన్యాసిరావు, శివరామ్, మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.ర

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.
- వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.





**కిర్లంపూడి, పెన్ పవర్,26:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే కాకుండా, నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసి పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. నియోజకవర్గంలో పదవులు పొందిన వైయస్సార్ సిపి నాయకులు ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ కోసం కష్టపడుతున్న తమను గుర్తించి పదవులకు సిఫారసు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో రౌతులపూడి మండలానికి చెందిన ములగపూడి రాజవరం, పెదశంకర్లపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు మండలం ఉపాధ్యక్షులుగా నియమితులైన ఏలేటి శ్రీను గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. గిరిబాబు మాట్లాడుతూ పదవులు పొందిన ప్రతి ఒక్కరూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి ప్రజా అవసరాలు తీర్చడంలో సహకరించి మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని సంక్షేమం అందక ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారన్నారు. వారందరికీ వైయస్సార్ సిపి హాయాంలో ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజవరం సర్పంచ్ సోమరౌతు తిరుమల వెంకన్న దొర, మాజీ సర్పంచ్ అంకం రెడ్డి సతీష్, తుర్ల సత్తిబాబు, వివేక్ కీర్తి, దలే గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ యాంకరేజ్ పోర్టును సందర్శించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :** రాష్ట్రంలోని సువిశాలమైన తీర ప్రాంతం, సహజ వనరులను సమర్ధవంతంగా వినయోగించుకునే విధంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం యాంకరేజ్ పోర్టును అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం యాంకరేజ్ పోర్టు నుంచి బార్జిలోకి లోడింగ్ ప్రక్రియను మారిటైమ్ బోర్డు, పోర్టు అధికారులతో కలిసి పరిశీలించచారు.అనంతరం కాకినాడ సీ పోర్టు ను పరిశీలించారు.మంత్రి మీడియా ప్రతినిధులన ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాకినాడలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు రావడం జరిగిందన్నారు. కాకినాడ గేట్ వే పోర్టు లిమిటెడ్ 2018 లో ఎంవోయూ చేసుకోవడం జరిగిందని ఈ ప్రాజెక్టు ద్వారా 3 బెర్త్ ల నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు.వీటిలో ఒక బెర్త్ ను బొగ్గు కొరకు, మిగిలిన 2 బెర్త్ ల ద్వారా ఇతర అవసరాలు తీర్చుకోవడం కోసం ఉపయోగించు కుంటున్నమని ఆయన తెలిపారు. 2022 లో ఈ ప్రాజెక్టు ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 16 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతులు చేస్తున్నారు.. 2026 లక్ష్యంగా పెట్టుకుని ఈ పోర్టు అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని వారిని ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఈ పోర్టులో అరబిందో ఇన్ ఫ్రా 74 శాతం మరియు 26 శాతం జీఎం ఆర్ వాటా ఉందని.. దీనిలో ప్రభుత్వం రెవెన్యూ షేర్ వాటా 2.7 శాతం తీసుకోవడం జరుగుతోంది.. 31 నుంచి 40 సంవత్సరాలకు 5.4 రెవెన్యూ వాటానూ, 40 నుంచి 50 సంవత్సరాల వరకు 10.80 శాతం రెవెన్యూ షేర్ ప్రభుత్వానికి వస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ.2,621 కోట్లు.. ఇప్పటికే 28 శాతం పనులు పూర్తి చేశారు.. మిగిలిన పనులు జూన్ 2026 పూర్తి చేయాలని ఒప్పందంలో ఉందన్నారు. భూసేకరణ వంటి కొన్ని సమస్యలు ఉన్నాయి.. వీటిని ఆర్డీవో, మారిటైమ్ బోర్డు సీఈవోలు త్వరితగతిన పరిష్కరించే ప్రయత్నం చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. తద్వారా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని మంత్రి తెలియజేశారు.కాకినాడ యాంకరేజ్ పోర్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నాం.హ్యాండ్లింగ్ సామర్థ్యం 4.ఎం.ఎం.టి గా ఉందన్నారు.గత ఏడాది 3.8ఎం.ఎం.టి బియ్యం ఎగుమతులు చేయడం జరిగింది. 2023 %-% 24 ఆర్ధిక సంవత్సరానికి ఈ పోర్టు ద్వారా రూ. 61 కోట్లు ఆదాయం వస్తే, నేడు మరో రూ. 7 కోట్లు పెరిగి.. ఈ 2024 %-% 25 ఆర్ధిక సంవత్సరంలో 68 కోట్లు ఆదాయం ఆర్జించడం జరిగిందని మంత్రి తెలిపారు. 1993 లో రూ. 293 కోట్లతో కాకినాడ డీప్ వాటర్ పోర్టు ప్రారంభించడం జరిగింది.. ఇందులో 3 బెర్త్ లున్నాయి.. 1998 లో ఈ పోర్టు ఆపరేషన్ లోకి వచ్చింది. ఈ పోర్టు హ్యాండ్లిగ్ సామర్థ్యం 26 ఎంఎంటి. ఇందులో %-%11 బెర్త్ లు ఉన్నాయి.. దీనిలో ప్రభుత్వం వాటా 22 % గా తీసుకోవడం జరుగుతోంది. ఈ పోర్టు ద్వారా ఎరువులు, ఆయిల్, షుగర్ వంటి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు.

ఉప్పాడ ఫిషింగ్ హార్బర్‌లి

గతంలో 2018 లో టీడీపీ అధికారంలో ఉండగా చంద్రబాబునాయుడు ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ ను రూ. 361 కోట్లతో ప్రారంభించడం జరిగింది.. గత 5 ఏళ్ల కాలంలో ఈ హార్బర్ నిర్మాణంలో అనేక సమస్యలు సృష్టించి, వైసీపీ ప్రభుత్వానికి సంబంధించిన కాంట్రాక్టర్ పనులు సకాలంలో పూర్తి చేయకపోతే, నేడు వ్యక్తిగతంగా సబ్ కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ముందుకు తీసుకెళ్తున్నాం.. గత ప్రభుత్వం నుంచి పనులు చేస్తున్న కొంతమంది కాంట్రాక్టర్లు ఇప్పటికీ పనుల్లో అలసత్వం వహిస్తున్నారని.. ఆయా పనులకు సంబంధించి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 5 నెలల కాలంలో పూర్తి చేసి, బెర్త్ లను మత్స్యకారులకు అంకితం చేయనున్నాం.. ఈ హార్బర్ కు సంబంధించి చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి.. వాటిని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా స్థానికంగా మత్స్యకారుల సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఫిషింగ్ బోర్డ్ ప్యాకేజింగ్ లో సమస్యలు తలెత్తి ప్రమాదాలు జరగకుండా భవిష్యత్తులో తగిన జాగ్రత్తలు తీసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు.మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వేట నిషేధ కాలంలో ఇచ్చే భృతిని రూ. 20 వేలకు పెంచడం జరిగిందన్నారు.త్వరలో మొత్తంగా పోర్టులు,ఫిషింగ్ హార్బర్ లకు సంబంధించిన పెండింగ్ పనులు, భూసేకరణ పూర్తి చేసి త్వరితగతిన నిర్మాణం చేపడతామన్నారు.అలాగే ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి పోర్టులతో రైల్వే,నేషనల్ హైవే ప్రాజెక్టుల అనుసంధానంకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయి.వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

గత 5 ఏళ్లుగా ఆర్ అండ్ బీ శాఖలో వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల దాదాపు 22 వేల కి.మీ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, ముఖ్యమంత్రి సూచనల మేరకు రూ.1061 కోట్ల గుంతల రహితంగా రాష్ట్రంలో రహదారులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు మెరుగ్గా పనిచేయడంతో నేడు రోడ్లపై ప్రజలు సంతోషంగా ప్రయాణీస్తున్నారని తెలిపారు. మిగిలిన రోడ్లకు సంబంధించి పీపీపీ మోడల్ కింద అభివృద్ధి చేస్తామని తెలిపారు. సీ కేటగిరీ కింద రోడ్లను అభివృద్ధి చేయడానికి మరో రూ. 1000 కోట్లు కేటాయించాల్సిందిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.త్వరలో ఆయా జిల్లాల్లో ఆర్ అండ్ బీ శాఖ పెండింగ్ రహదారులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్,మారిటైమ్ బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, ఫోర్డ్ అధికారి ధర్మశాస్త్ర ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య



**గోకవరం , పెన్ పవర్, ఏప్రియల్ 26:** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం హేయమైన చర్యని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఇన్‌ఛార్జి తోట నరసింహం ఆదేశాల మేరకు గోకవరం పాతబస్టాండ్ సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మశాంతి కోసం శనివారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి ప్రదర్శన నిర్వహించారు. మృతుల ఆత్మశాంతికి మౌనం పాటించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉగ్రవాదులు అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారన్నారు. తోటి భారతీయులపై ఇటువంటి దాడి జరగడం బాధాకరమన్నారు. భారతీయులంతా కులమతాలకు అతీతంగా ఐకమత్యంగా ఉండాలన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా**

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 26:** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.శనివారం నాడు సీతానగరం మండలం లోని రఘుదేవపురం గ్రామ కార్యకర్తలు మరియు నాయకులతో జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నా కార్యకర్తలు నా కుటుంబం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమేనని గెలిచిన,

ఓడిన జక్కంపూడి కుటుంబం ఏప్పుడు ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. రాజకీయాలలో నిబద్ధత కలిగి ఉండి పది మందికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వెళ్తున్నామని ఆయన తెలియజేశారు.ప్రతిగ్రామంలో

వైఎస్ఆర్సిపి కి బలమైన నాయకత్వం ఉందని గడిచిన ఎన్నికలలో నాయకులు,కార్యకర్తలకు మధ్య ఎటువంటి బేదాభిప్రాయాలకు తావు లేకుండా వాటిని సరిదిద్దుకుంటూ నా కార్యకర్తలు నా కుటుంబం కార్యక్రమం ద్వారా ముందుకు వెళ్తున్నామ న్నారు.

ఎన్నికల సమయంలోతెలుగుదేశం, జనసేన బిజెపి మూడు రాజకీయ పార్టీలు కలిసి ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత హామీలతో నమ్మబలికి అధికారాన్ని చేజిక్కించుకోవడం

జరిగిందన్నారు..అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి నేతలుఆ తర్వాత మహిళలు,రైతులు, కూలీలు ,విద్యార్థులు. ఇలా అన్ని వర్గాలను మోసగించారన్నారు. అందుకే 10 నెలలకే కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు.గత ఎన్నికలలో చంద్రబాబు నాయుడు తనయుడు లోకేష్ సూపర్ సిక్స్ పథకాలు అమలు కానీ పక్షంలో కాలర్ పట్టుకుని నిలదీయాలని బహిరంగంగానే చెప్పారని తొందరలోనే ప్రజలు నిలదీసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

కూటమి నేతలు 'సూపర్ సిక్స్' హామీల అమలుపై దృష్టి సారించకుండా కేవలం వైఎస్సార్‌సీపీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు.గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలతో మమేకమై వారి సమస్యలు, మనోభావాలను తెలుసుకుంటున్నామని కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలకు జక్కంపూడి కుటుంబం అండగా ఉంటుందన్నారు.ప్రస్తుతం

అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా ఉన్నారని,ప్రజల పక్షాన నిలబడి ప్రజలలో ధైర్యాన్ని భరోసాన్ని కల్పించవలసిన బాధ్యత మాపై ఉన్న నేపథ్యంలో రానున్న కాలంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు అందరితో కలిసి కూటమి ప్రభుత్వంఅరాచకాలను నిలదీసే కార్యక్రమం చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ లో ప్రథమ స్థానం సాధించిన అడపా తన్మయి.





**టి.నరసాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 26:** రంగోత్సవ్ నేషనల్ ఆర్ట్ కాంపిటేషన్ ఢిల్లీ వారి నిర్వహించిన కార్యక్రమంలో అడపా తన్మయి పాల్గొని మొదటి స్థానం సాధించిందని తండ్రి అడపా నాగరాజు మండల జనసేన అధ్యక్షులు తెలిపారు . ఈ సందర్భంగా అడపా నాగరాజు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ జంగారెడ్డిగూడెంలో తన్మయి తొమ్మిదో తరగతి చదువుచున్నదని, చదువుతోపాటుగా ఆర్ట్స్ విభాగంలో జాతీయస్థాయి విజేతగా నిలవడంతో రంగోత్సవ్ నేషనల్ ఆర్ట్ కాంపిటేషన్ ఢిల్లీ వారు బహుమతి ప్రధానం చేశారని చెప్పారు. విద్యార్థిని,విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాలలో నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు.

## ఎస్సీ రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 26 :** మండల పరిధిలో ఉన్న షెడ్యూల్ కులము నకు చెందిన నిరుద్యోగ యువతకు ఒక్క యూనిట్ రుణం మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి షెడ్యూల్ కులముల సేవా సహకార సంస్థ ద్వారా మూడు లక్షల రూపాయలు విలువైన యూనిట్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో లక్ష రూపాయల సబ్సిడీ, 1,85,000 రూపాయలు బ్యాంక్ రుణం, పదిహేను వేల రూపాయల లబ్ధిదారుని వాటా ఉంటుందని తెలిపారు. ఏ పీ ఓ బి ఎం ఎం ఎస్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 32 రకాల యూనిట్లు ఉన్నాయని,మే 10వ తేదీ దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరితేదని ఎంపీడీవో తెలిపారు.

## జనసేన జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** ప్రతి గ్రామంలో జనసేన జెండా రెపరెపలాడించడమే తమ లక్ష్యమని కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)అన్నారు. ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుప్పెన శీరం (శ్రీను), గ్రామ అధ్యక్షుడు కుప్పెన శ్రీను అధ్యక్షతన ఉత్తరకంచి గ్రామ జన సైనికులు ఆధ్వర్యంలో జనసేన జెండా స్తూపాన్ని ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు విచ్చేసి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ తో కలిసి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతోనే సాధ్యమైందన్నారు. రైతన్నలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు 24 గంటల్లో ధాన్యం సొమ్ము రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, వైసిపి ప్రభుత్వం లాగా మాటల ప్రభుత్వం కాదన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యా యన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పెంకతో మోహన్,సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు, జనసేన నాయకులు రామకుర్తి కామేష్, గాబు సుభాష్, కరణం సుబ్రహ్మణ్యం, తలపంటి బుజ్జి, దలే జ్యోతి, మేకల కృష్ణ, పిల్లా పద్మరాజు, గంగిరెడ్ల మణికంఠ, అచ్చే వీరబాబు, గుండం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల నాటు సారా తో ఓ వ్యక్తి అరెస్టు: ఎస్సై బి.వినోద్...



**అడ్డతీగల, పెన్ పవర్,ఏప్రిల్ 26:** అడ్డతీగల సిఐ బి.నరసింహామూర్తి ఆధ్వర్యంలో ముందస్తు సమాచారం మేరకు మద్యం నియంత్రణ చర్యల్లో భాగంగా అడ్డతీగల పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. మండలానికి చెందిన ఎల్లవరం గ్రామంలో నాటు సారా విక్రయాలు జరుగుతున్నట్లు లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు,శనివారం పోలీసులు ఆకస్మిక దాడులునిర్వహించారు. ఎల్లవరం గ్రామానికి చెందిన ఒక ఇంటిపై దాడి చేసి, 10లీటర్ల అక్రమంగా తయారుచేసిన నాటు సారాను స్వాధీనం ఒక వ్యక్తిని అరెస్టు చేసి అనంతరం అడ్డతీగల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు అడ్డతీగల ఎస్సై వినోద్ తెలిపారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 26 :**కాకినాడ ట్రాఫిక్-1 సిఐ.ఎన్ రమేష్ ఆధ్వర్యంలో 1 టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యం. నాగదుర్గారావు ట్రాఫిక్ ఎస్సైలు సిబ్బంది తో కలిసి శనివారం కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ నందు ఆటో డ్రైవర్స్ కు, ట్రాఫిక్ నియమ నిబంధనలపైన కొత్త ట్రాఫిక్ జరిమానాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా ఆటోల యొక్క రికార్డ్స్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లతో మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ప్రయాణం చేయకూడదని, త్రాగి డ్రైవింగ్ చేయడం నేరమని, పరిమితికి మించి ప్రయాణికులను స్కూలు పిల్లలను ఆటోలో తీసుకువెళ్లకూడదని అదేవిధంగా సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నియమాలను అతిక్రమించిన వారిపై ఎం వి యాక్ట్ చట్ట ప్రకారం భారీ జరిమానాలు విధించ బడతాయని పలు సూచనలు చేశారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్న జగన్

- **రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 26:**ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ నేడు సీఎం డిప్యూటీ సీఎం ల సమర్థత చూసి ఓర్వలేక విషం చిమ్ముతున్నాడని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ విమర్శించారు. శనివారం కాకినాడ వలసపాకల గంగరాజు నగర్ లో గల జనసేన పార్టీ రూరల్ కార్యాలయం లో జరిగిన పాత్రికేయ సమావేశం లో

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ వైసీపీ కంపెనీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి మాటలను ఖండించారు.జగన్ మోహన్ రెడ్డి కి, వైసీపీ కంపెనీ కి ఆంధ్రప్రదేశ్ అన్నా, ఆంధ్రప్రదేశ్ ప్రజలన్న అంత కోపం ఎందుకో అర్థం కావడం లేదని అన్నారు. వైసీపీ ని పార్టీ అనేకంటే జగన్ కంపెనీ అనడం సబబుగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు వైసీపీని ఒక పార్టీగా కాకుండా ఒక కంపెనీ లాగా ఆయన నడిపారని ఎద్దేవా చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారం లోకి వచ్చాక పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని విమర్శించారు.డొల్ల కంపెనీలకు భూములు కారు చౌకగా కట్టబెట్టే స్తున్నారని 21 సూట్ కేస్ కంపెనీలు పెట్టిన జగన్మోహన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ఉషా క్లస్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీకి ఎకరం భూమి రూపాయికి దోచి పెట్టేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.మాతృ భూమి కి మంచి చేద్దామని వస్తున్న ఎన్నారైలను జగన్ అవమానిస్తున్నారని,

కుట్రపూరితంగా మీరు ఇటువంటి అల్లరి చేస్తే మీ కుట్రలను త్రిప్పి కొడతామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వ్యాఖ్యానించారు. కాకినాడలో మొదటిసారిగా బీచ్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని మే 2,3,4 తేదీలలో పోటీలు జరుగుతాయని తెలిపారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు,జనసైనికులు, పాల్గొన్నారు.

## కూనవరం ఆర్ అండ్ ఆర్ గ్రామసభ ప్రశాంతం





**-ఆర్ అండ్ ఆర్ అర్హులు 1183**

**-అనర్హులు 179**

**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 26.**పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ గ్రామసభను మండల కేంద్రంలో జెడ్పీ హైస్కూల్ నందు చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామసభలో అర్హులు మరియు అనర్హుల పేర్లు చదివి వినిపించారు.పిడిఎఫ్ లో నమోదు కాని వారి పేరు,ఇన్ వ్యాలిడ్ రెండు జాబితాలలో పేరు నమోదు కాని వారు గ్రామసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు దరఖాస్తులు ఇవ్వాలని పిఓ అన్నారు.గ్రామసభ జరిగిన నాటి నుండి 15 రోజుల వ్యవధిలో నిర్వాసితులు నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.పిఓ మాట్లాడుతూ ప్రతి ఒక నిర్వాసితుడికి న్యాయం జరుగుతుందని,ఏ ఒక్కరు కూడా అధైర్య పడవద్దని గ్రామసభలో అన్నారు.డ్రాఫ్,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనలు పంపడానికి నిర్వాసితుల నుండి ఫిజికల్ డాక్యుమెంట్స్ అవసరమని ప్రతి ఒక్కరూ ఫిజికల్ డాక్యుమెంట్స్ పంచాయతీ సెక్రటరీ కి అందించాలని తెలిపారు.మండలంలో 1183 మంది ఆర్ అండ్ ఆర్ కు అర్హులు కాగా 179 మంది అనర్హులని తెలిపారు.151 మంది దరఖాస్తులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు అందించారు.అనర్హుల నుంచి తీసుకున్న దరఖాస్తు పరిశీలించి వారిని కూడా 28 గ్రామసభ నాటికి అర్హులుగా గుర్తించి వారికి కూడా న్యాయం చేస్తామని తెలిపారు. నిర్వాసితులు ఎవరు కూడా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భం గా సూచించారు.ఇప్పటి వరకు 28 గ్రామసభలు నిర్వహించడం జరిగిందని,మిగిలిన 4 గ్రామాల గ్రామసభలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.మండల కేంద్రంలో ప్రశాంతంగా గ్రామసభ పూర్తి కావడంతో అధికారులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ,జెడ్పీటీసి గుజ్జా విజయ,సర్పంచ్ మల్లంపల్లి హేమంత్,ఎంపిటీసీ కొమ్మని అనంతలక్ష్మి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వై వెంకటేశ్వరరావు,తహశీల్దార్ కే శ్రీనివాస్,ఎంపీడీవో రామాంజనేయులు,రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటిపల్లి హైస్కూల్లో పది పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ విద్యార్థులను అభినందించిన రేవు శ్రీను.



**కె గంగవరం పెన్ పవర్ ఏప్రిల్ 26:** కే గంగవరం మండలం కోటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణులైన స్కూల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలుసాధించిన విద్యార్థి విద్యార్థినీ లను శనివారం టీడీపీ సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న(రేవుశ్రీను) వారి స్వగృహం నందు అభినందనసభ జరిగినది.కోటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరవల్లి వెంకట దుర్గ 530 స్కూల్ ఫస్ట్,తమ్మా మాధురి 487 స్కూల్ సెకండ్,యండమూరి దుర్గ మహేష్ 481 థర్డ్ క్లాస్ లు సాధించారు.వీరిని టీడీపీ సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న రేవుశ్రీను అభినందించి భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి అలాగే తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారిని సన్మానించి సత్కరించడం జరిగినది. అలానే కామిశెట్టి దీపికా 560 మార్కులు. స్కూల్ ఫస్ట్ సెయింట్ ఇన్ గ్రేరియా స్కూల్ రామచంద్రపురం.గాలి సాయి రమ్య శ్రీ 558 మార్కులు. స్కూల్ ఫస్ట్ .భాష్యం స్కూల్ రామచంద్రపురం విద్యార్థులను అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు,ఊడిమూడి గ్రామ నీటి సంఘం ప్రెసిడెంట్ మరియు నీటి సంఘం వైస్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ తాడాల లోవరాజు ,మాజీ పిఎసి చైర్మన్ మానే గంగాధర రావు (చిన్న ), మాజీ విద్యా కమిటీ చైర్మన్ అయినవిల్లి సూరిబాబు, దూడల అన్నవరం,మానే సాయిబాబు,నిమ్మన శేషాద్రి, కామిశెట్టి రమేష్,విద్యా కమిటీ చైర్మన్ యండమూరి అనిత వీరబాబు,సంగి రాజు, తుమ్మలపల్లి దుర్గారావు, మరియు కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది.

## అతి విశేషమైన శని త్రయోదశి పర్వదినం



**మండపల్లికి పోటెత్తిన భక్తులు**

**కొత్తపేట,పెన్ పవర్, ఏప్రియల్ 26,** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మండపల్లిలో వేంచేసియున్న శనీశ్వర స్వామి వారి ఆలయం వేలాదిమంది భక్తులతో నిండిపోయింది. అమావాస్య ముందు వచ్చిన అతి విశేషమైన శని త్రయోదశి పర్వదినం కావడంతో నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు దోష నివారణ కోసం అర్ధరాత్రి 12 గంటల నుండి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శని దోష నివారణ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి తైలాభిషేకాలు సమర్పించారు.పోటెత్తిన భక్తజనం దృష్టిలో పెట్టుకొని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ఆలయానికి తైలాభిషేకాల ద్వారా 14లక్షల84వేల130 రూపాయలు, ఆన్ లైన్ పరోక్ష పూజల ద్వారా 9లక్షల28వేల రూపాయలు, అన్న ప్రసాద విరాళాలుగా 29వేల256 రూపాయలు మొత్తంవెరసి 24లక్షల41వేల386రూపాయలు ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.

## అంగరంగ వైభవంగా గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం.





**-అమ్మవారికి పది లక్షలు విలువ చేసే వెండి కిరీటం బహూకరణ.**

**కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్ 26:** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని గత పది రోజులుగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, గరగ నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సంపర సుధాకర్ అమ్మవారికి పది లక్షల రూపాయలు విలువ చేసే వెండి కిరీటంతో పాటు సుదర్శన చక్రం బహూకరించారు. ఆలయానికి విచ్చేసిన సంపర సుధాకర్ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార నిమిత్తం రాజమండ్రిలో స్థిరపడడం జరిగిందని, గ్రామానికి వచ్చిన ప్రతిసారి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. అమ్మవారికి కిరీటం లేకపోవడం చూసి అమ్మవారికి వెండి కిరీటం ఇవ్వాలని గతంలో స్వర్గీయ కాళ్ల దొంగబాబుకు మాట ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అమ్మవారికి కిరీటంతో పాటు సుదర్శన చక్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మవారి దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ అమ్మవారికి పది లక్షల రూపాయలు విలువచేసే వెండి కిరీటంతో పాటు సుదర్శన చక్రం అందజేసిన సంపర సుధాకర్ అమ్మవారి ఆశీస్సులతో వ్యాపారంలో దిన దినాభివృద్ధి చెందడమే కాకుండా, ఆయురారోగ్యాలు, సకల సంపదలతో కలిగి ఉండాలని ఆశీర్వదించారు. అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని చిల్లంగి గ్రామంతోపాటు కిర్లంపూడి జగపతినగరం గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు, అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవి సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలు అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ఐదు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,32,590, అన్నదాన విరాళాల ద్వారా రూ. 58,073, కేశఖండన ద్వారా రూ. 9,360 తులాభారం ద్వారా రూ. 700, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 22,395, మొత్తం రూ. 3,23,118 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, అలాగే వేసవి దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేశామని, సుమారు నాలుగు వేల వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు -వేణుగోపాల్





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 26.** ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు నిలదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాజీమంత్రి చిల్లు బోయిన వేణు గోపాల్ అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం స్థానిక కళ్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగింది. వైఎస్ఆర్సిపి మండలం శాఖ అధ్యక్షులు వెలగ శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశానికి మాజీ మంత్రులు వేణుగోపాల్, తానేటి వనిత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ జక్కంపూడి రాజాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ రాజకీయాల్లో జయాపదాలు జయాలు సర్వ సామాన్యం అన్నారు. వాటము నుండి గుణపాఠం నేర్చుకుని గెలుపును వెతుక్కోవలసి ఉందన్నారు. పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఏ గ్రామంలో కూడా ఏ ఒక్క కార్యకర్త, పగలు ఏ పథకం తమకు అందలేదని అడిగిన వారు లేరని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాలన ఇంతంతమాత్రంగా ఉందని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ నేడు గణిత పేద తారతమ్యం లేకుండా అంతా ఒకే చోట వైద్యం పొందుతున్నారంటే దానికి ప్రధాన కారణం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ ఆశించిన పాలన రాష్ట్రంలో జరిగిందన్నారు. మాజీ మంత్రి వనిత మాట్లాడుతూ పేదవాడి ఇంటికి పాలన పంపించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కొందరు నాయకులు వైసిపి నీ అంతం చేస్తామన్న మాటల్లో కలగానే మిగిలిపోతాయని వాస్తవ రూపం దాల్చావు అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. సమావేశం అనంతరం పహాల్గంలో జరిగిన ఉగ్రవాదుల దారిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇళ్ల భాస్కరరావు, జడ్పిటిసికే లలిత, కోసం రామ్మోహన్ రెడ్డి, వల్లభనేని సత్యనారాయణ, కురుకూరి ధనలక్ష్మి నాగేశ్వరరావు దంపతులు, జజ్జవరపు అన్నవరం, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి పరామర్శ



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఏప్రిల్ 26:** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో జనసేన పార్టీ మండల సీనియర్ నాయకులు మేడిబోయిన శ్రీను ఇటీవల బైక్ ప్రమాదంలో గాయాల పాలయ్యారు. చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనును శనివారం జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జనసేన నాయకులు సత్తి సోమరాజు, అంకం ఓం కృష్ణ, మాదారపు వీరబాబు తదితరులు ఉన్నారు.

## తూటాలకు బలైన పర్యాటకులకు సంఘీభావం



**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 26:** పహల్గాంలో ఉగ్రవాదుల తూటాలకు ప్రాణాలు వదిలిన పర్యాటకులకు సంఘీభావంగా వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ శనివారం గొల్లపాలెం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పలువురు కూటమి నాయకుల ఆధ్వర్యంలో గొల్లపాలెం ఎస్ బి ఐ బ్యాంక్ నుంచి కాజులూరు సెంటర్ వైఎస్సార్ విగ్రహం వరకు ఉగ్రవాదులకు వ్యతిరేకంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. పర్యాటకులపై పాశవికంగా చేసిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పలు నినాదాలు చేశారు. ఉగ్రవాదలను ఉపేక్షించరాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులైన పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు నినదించారు. దోషులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని దూడల శంకరనారాయణ తదితరులు పేర్కొన్నారు.

# అవిడి గ్రామంలో రోడ్డు ప్రమాదం ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్

- ఉపాధి హామీకూలీలకు తీవ్ర గాయాలు ఇద్దరి పరిస్థితి విషమం







**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రియల్ 26:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం అవిడి గ్రామ శివారు చప్పిడి వారి పాలెంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనుల నిమిత్తం గ్రామానికి చెందిన 8 మంది మహిళలు గుబ్బల నాగలక్ష్మి, కుడిపూడి నాగమణి, ఇళ్ల వెంకటలక్ష్మి, చప్పిడి గౌరీ లక్ష్మి, పితాని సత్యవతి, చప్పిడి ఘనమ్మ ,పట్టపర్తి నాగలక్ష్మి, గుబ్బల లక్ష్మి అనివార్లు ఏపీ05 టి.ఎక్స్ 5803 నెంబర్ గల ఆటోపై అవిడి గ్రామం సత్తమ్మ తల్లి గుడి దగ్గర పని నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో చప్పుడు వారి పాలెం హై స్కూల్ మలుపు తిరుగుచుండగా ,అవిడి వైపు నుండి డామ్ సెంటర్ వైపు వెళుతున్న ఎ.పి 20 ఏ.యు 2598 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్ను స్పీడుగా నడుపుకుంటూ వచ్చి ఉపాధి హామీ పథకం కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను బలంగా గుద్దినదిని ,ఈసంఘటనలో ఆటోలో ఉన్న ఆరుగురికి గాయాలయ్యాయిని వీరిని అంబులెన్స్ లో కొత్తపేట గవర్నమెంట్ హాస్పటల్ కి తీసుకొచ్చి జాయిన్ చేయగా డాక్టర్ వైద్యం చేస్తున్నట్లు ,మిగిలిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఆటోలో ఉన్న గుబ్బల నాగలక్ష్మి భర్త శ్రీను (45) కొత్తపేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు. దీనిపై కొత్తపేట సబ్ ఇన్స్పెక్టర్ జి సురేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులతో పోటెత్తిన వాడపల్లి క్షేత్రం





- వెంకన్న మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహించిన భక్తులు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 26:** కోనసీమ తిరుమల వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభూ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది గా భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నను దర్శించుకుంటున్నారు. శనివారం వేకువ జామున స్వామివారి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ, అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి హారతితో భక్తులకు దర్శనం కల్పించారు. దూర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే భక్తులు గౌతమీ గోదావరి నదిలో తల స్నానాలను ఆచరించి స్వామివారికి తల నీలాలు నిచ్చే భక్తులు స్వామివారి సమర్పించుకుని ముక్కుని తీర్చుకుంటున్నారు. తెల్లవారుజామున 3:00 నుండి స్వామివారికి దర్శనం ఇచ్చరు. ఏడు వారాల నోము నోసుకొనే భక్తులు ఆలయ మాడవీధులు ఏడు ప్రదక్షిణాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి వసంత మండపంలో అష్టోత్తర పూజ నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనములు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు . స్వామి వారి శనివారం ఒక్కరోజే 49,60,411 రూ విరాళం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ తెలిపారు.

# శాంతివర్ధన పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** పెద్దాపురం మండలంలోని పులిమేరు శివారులో ఉన్న శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక పాఠశాలను రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఎమ్.ఎల్.ఎస్.సి ప్యానెల్ అడ్వకేట్స్, పారా లీగల్ వాలంటీర్స్ తో కూడిన బృందంతో పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి గండిపోము బుల్లెమ్మ శనివారం తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పాఠశాల తరగతి, పడక గదులు, మరుగుదొడ్లు, వంటగది, ఫిజియోథెరపీ జరుగుతున్న విధానం, అన్ని రికార్డులను పరిశీలించి విషయాలను పాఠశాల నిర్వాహకుడు రాయవరపు వీరబాబును అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలకు బస్సు పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ మడికి రాంబాబు, సకురు దుర్గారావు, కేఎంఎల్ గణేష్, పిఎల్వీస్ నూతలపాటి అప్పలకొండ, ఎన్.వి. రమణ, బి. సూర్యనారాయణ, ఎం. చంద్రరావు, నానిబాబు, కేవీవీ లక్ష్మీ, పాఠశాల ఏవో వేణు, బాబి, బుజ్జి, సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కాగా విజన్ ప్లాన్

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 26 :** భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా నియోజకవర్గ విజన్ ప్లాన్ను పక్కాగా రూపొందించాలని పెద్దాపురం ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి సూచించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ – 2047లో భాగంగా విజన్ ప్లాన్ రూపకల్పనపై స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం నియోజకవర్గ అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆర్డీవో మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు ఉండాలన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాలు ఎలా అభివృద్ధి చేయవచ్చో తెలిపే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. నియోజక వర్గంలో ఉన్న అవకాశాలను అనుసరించి వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల అభివృద్ధి చెందే విధంగా ప్లాన్ రూప కల్పన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న ఈ నిర్ణయంతో నియోజక వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నియోజకవర్గ ప్రొఫైల్ను ప్రస్తావిస్తూ నియోజకవర్గం స్థానం, ప్రాంతం, భూభాగం, సహజ వనరు లపై వివరాలు వంటి సంక్షిప్త సమాచారాన్ని చేర్చాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..



## పోలవరం గ్రామ సభలు





**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 26:** పోలవరం ముంపుకు గురి అవుతున్న చింతూరు, కూనవరం, వి ఆర్ పురం, మండలాలోని కూనవరం, వడ్డిగూడెం, చొప్పలి, మల్లెతోట గ్రామాలలో అర్ అండ్ అర్ గ్రామ సభలు నిర్వహించారు. అర్హుల, అనర్హుల జాబితాను ప్రజా ప్రతినిధులు, అధికారుల, నిర్వాసితుల సమక్షంలో చదివి వినిపించారు, గ్రామసభలలో అనర్హులు రెండు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి దరఖాస్తులు అందించవచ్చు అని ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు పేర్కొన్నారు. గ్రామ సభ జరిగిన నాటి నుండి 15 రోజుల వరకు నిర్వాసితులు నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక నిర్వాతుడికి న్యాయం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధముగా డ్రాఫ్ట్ అర్ అండ్ అర్ ప్యాకేజీ ప్రతిపాదనలు పంపడానికి నిర్వాసితుల నుండి ఫిజికల్ డాక్యుమెంట్స్ అవసరం అవుతాయి ఫిజికల్ డాక్యుమెంట్స్ పంచాయతీ వారికి సమర్పించ వలసిందిగా కోరినారు. ఈ నాలుగు గ్రామాలలో మొత్తం 2841 మంది పిడిఎఫ్ లు ఉన్నారు అని వారిలో 2521 మంది అర్హులు మరియు 320 మందిని అనర్హులగా గుర్తించడం జరిగినది. అనర్హుల నుంచి తీసుకున్న దరఖాస్తు పరిశీలించి వారిని కూడా రెండవ గ్రామ సభ నాటికి అర్హులుగా గుర్తించి వారికి కూడా న్యాయం చేయటం జరుగుతుంది అని తెలిపారు. నిర్వాసితులు ఎవరు కూడా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసోవద్దని ఇప్పటి వరకు వరకు 28 గ్రామసభలు నిర్వహించడం జరిగినది మరియు మిగిలిన 4 గ్రామాల గ్రామసభలుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ గ్రామసభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహశీల్దార్లు, ఎంపీడీవో లు, రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద ఆకస్మిక వాహనాలు తనిఖీ





**కిర్లంపూడి, పెన్ పవర్ ఏప్రియల్ 26 :** మండలంలోని కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం పోలీసులు అకస్మిక వాహనాలు తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ జిల్లా ఎస్పీ, జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు నేరాలు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద పెద్దాపురం డి.ఎస్.పి, శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ఆకస్మిక వాహనాలు తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనాలు తనిఖీ తో పాటు, అనుమానితులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై ఆర్ కె.శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్, జగ్గంపేట ఎస్ ఐ,టి రఘునాధరావు, పలువురు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అధికారుల కళ్ళు కప్పి బినామీ నిర్మాణాలు.

- పంచాయతీ నోటీసులకు లెక్కచేయని అక్రమ నిర్మాణదారులు.



**అరకులోయ పెన్ పవర్ 26:** అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ ఎండపల్లి వలస టీచర్స్ కాలనీలో అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ కట్టడాలకు అదుపు అడ్డు లేకుండా పోతోందని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు కళ్ళకు గంతలు కట్టినట్టు వ్యవహరిస్తున్నారనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పద్మాపురం పంచాయతీ యండపల్లి వలస గ్రామం కెనరా బ్యాంక్ సమీపంలో అక్రమ బినామీ నిర్మాణం జోరుగా సాగుతున్నాయినీ. కాఫీ హౌస్ యజమాని ఓ గిరిజనుడిని అడ్డు పెట్టుకొని బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారనీ. బినామి దారుడు గ్రామం వేరైనా ఆస్థలం వేరేవారి పేరుపై ఉన్నా కాఫీ హౌస్ యజమాని దర్జాగా గెడ్డ పోరంబోకు భూమి కొంత కలుపుకొని నిర్మాణాలు చేయిస్తున్నాడనీ ఆరోపిస్తున్నారు. ఏజెన్సీలో 1/70 చట్టాలు తుంగలో తొక్కి బినామీ దారులతో నిర్మాణాలు చేపడుతున్నారనీ దీనిపై అధికారులకు పిర్యాదులు చేసిన పూర్తి స్థాయిలో పరిష్కారం చేయని పరిస్థితులు ఏర్పడుతున్నాయినీ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బినామీ పేరుతో ఎటువంటి అనుమతులు లేకున్నా నిర్మాణాలు చేస్తుంటే అధికారులు మౌనం వాయిస్తున్నారని గిరిజనులు విచారణ వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశామని చేతులు దులుపుకుంటున్నారే తప్పా పూర్తి స్థాయిలో బినామీ నిర్మాణం నిలిపివేసే చర్యలు తీసుకోవడంలేదనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముడుపులు అందుతున్నాయానీ పల్లూరు ఆరోపిస్తున్నారు. తక్షణమే కెనరా బ్యాంక్ సమీపంలో కాఫీ హౌస్ యజమాని నిర్మాణం పై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని, నూతన నిర్మాణం పనులు నిలిపివేయాలని స్థానికరిజనులు డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల అల్లూరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని. పాడేరు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని, స్థానికులు రెవిన్యూ ఏజెన్సీ కోర్టు సైతం ఆశ్రయిస్తామని ప్రజా సంఘాల నాయకులు, గిరిజనులు హెచ్చరిస్తున్నారు. దీనిపై అరకులోయ తహసీల్దారు ప్రసాద్ కు వివరణ కోరగా తక్షణమే నిలిపి వేస్తానని వివరణ ఇచ్చారు. పద్మాపురం రెవెన్యూ అధికారి వెంకటేష్ కు బినామీ నిర్మాణాల సంబంధిత పత్రాలు తనిఖీ వేయాలంటూ ఆదేశాలు జారీచేశారు...పద్నాపురం పంచాయతీ అధికారికి వివరణ కోరగా ఎటువంటి అనుమతులు లేవని, పనులు నిలిపి వేయాలంటూ మూడు సార్లు నోటీసులు జారీ చేయడం జరిగిందని, తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.





**కుమ్మలక్ష్మీపురం.ఏప్రిల్ 25 పెన్ పవర్.** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలను ఆమె కు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే ప్రతి సమస్యలను పరిశీలించి తనే స్వయంగా చొరవ తీసుకొని ప్రతి సమస్యను గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు.విప్లవ కుమార్, సత్యంనాయుడు, మరియు తదితరులు ఉన్నారు.

## రేషన్ సరుకులు ఖచ్చితమైన కొలతలతో పంపిణీ చేయాలి

- తహసిల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ టి.రామకృష్ణ సేల్స్ మాన్లు,ఎండియు ఆపరేటర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.రేషన్ కార్డు ఈకేవైసీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జీకే వీధి-2,పెదవలస, దుప్పుల వాడలో ఈ కేవైసీలు ఎక్కువగా పెండింగ్ ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని సూచించారు. అలాగే కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసేటప్పుడు ఖచ్చితమైన కొలతలతో పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవ్, సేల్స్ మన్లు, ఎండియు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు.




**అరకులోయ పెన్ పవర్ 26:**ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలన అవగాహన ర్యాలీ.గంజాయి వద్దు ఆరోగ్యమే ముద్దు. గంజాయి వద్దు భవిష్యత్తు ముద్దు అని లోతేరు గ్రామపంచాయతీ శనివారం వారపు సంతలో ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా అరకులోయ మండలం లోతేరు గ్రామపంచాయతీ శనివారం వరకు సంత ప్రాంతంలో గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు. గంజాయి వద్దు భవిష్యత్ ముద్దు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి యూవతకు అవగాహన ర్యాలీ కార్యక్రమం ద్వారా ట్రైబల్ ఫ్యామిలీ వెల్పర్ సొసైటీవారు ఏర్పాటు చేసిన గంజాయి నిర్మూలన అవగాహన సదస్సులో ప్రతి యువత చెడుక్రియలు లోను కాకుండా తమ భవిష్యత్తు కొరకు మంచి ఆలోచన కలిగి మత్తు పదార్థాలు సేవించకుండా భవిష్యత్ కార్యాచరణాన్ని రూపొందించుకోవాలని ప్రతి గ్రామములో చదువుకున్న యువత ప్రస్తుత పరిస్థితులను అవగాహనపరుకొని తమ జీవితాల కొరకు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకొని ఐటిడిఎ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ లు పొంది తల్లిదండ్రుల కష్టానికి ఫలితం చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు. మన పెద్దలు చెప్పిన మాట ప్రకారం నేటి బాలలు రేపటి పౌరులుగా తయారై బాధ్యత కలిగిన యువతగా ఉండాలని గ్రామంలో మూఢనమ్మకాలు పై గ్రామ స్థాయిలో అవగాహన పరుస్తూ ముందుకు నడవాలని ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫ్యామిలీ హెల్పర్ సొసైటీ టీం, గిరిజనులు యువత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం లోనే కార్యకర్తకి గుర్తింపు పెరుగుతుంది తెలుగు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 26:**కార్యకర్తలుకీ తెలుగు దేశం లోనే మంచి గుర్తింపు లభిస్తుంది అని తెలుగు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షలు గునూరు మల్లు నాయుడు గారు అన్నారు లక్ష్మి దేవి పేట లో సభ్యత్వం కార్డ్స్ పంపినో పాల్గొని కార్డు ఉపయోగాలు చెప్పి కార్యకర్తకి అందించారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ





**గాజువాక: గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 26:**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న ప్రసాదం ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటేనని అన్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. రేపు అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక హెూమం అభిషేకాలు ఈ కార్యక్రమంలో భక్తులెల్లరు పాల్గొని పునీతులు కావలసిందిగా కోరడమైనది.ఈ యొక్క కార్యక్రమంలో పెంటకోట రాజు, ఓల్లేటి నూకరాజు,జి. కళిప్రసాద్,రత్నకుమారి,జి.సురేష్,కమల,జి.దేవి,చిరంజీవి,రంజిత్ సింగ్,బాబిత,శరగడం సావిత్రమ్మ,నాగమణి, కొవిరి జానకి,బొబ్బిలి స్వాతి,లక్ష్మమ్మ, చిట్టెమ,మంగమ్మ, సరస్వతి, జ్యోతి, హిమజ, వరలక్ష్మి,లత,గౌరీ,రామ,కుమారి , పండూరి అరుణ, కె. భవాని,ఎం.ఈశ్వరమ్మ చిన్నమ్మలు, చాముండేశ్వరి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జోరంగి ప్రసాదుకు నివాళి అర్పించిన వైస్ ఎంపీపీ ఎంపీటీసీ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 26:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ సిరిబాల గ్రామంలో స్థానిక ఎంపీటీసీ జోరంగి సరస్వతి యొక్క భర్త జోరంగి ప్రసాద్ యొక్క జ్ఞాపకార్ధ కూడికను నిర్వహించారు. ఈ జ్ఞాపకార్థ కూడికలో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులు పాల్గొని ఆయనతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన పద్మావతి



**నర్సీపట్నం, పెన్ పవర్ ( ఏప్రిల్ 26 ) :**నర్సీపట్నం మున్సిపాలిటీ, 26వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న డ్రైనేజ్ కాలువకు పద్మావతి ప్రత్యేక చొరవతో రూ.26 లక్షల నిధులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంజూరు చేయించారు. ఇటీవల ఈ కాలువ అభివృద్ధి పనులకు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. శనివారం కౌన్సిలర్ పద్మావతి ఈ పనులను స్వయంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు కోరారు. అవసరమైన పలు సూచనలు చేశారు. కాలువ పనులు ప్రజలకు ఉపయుక్తంగా, శాశ్వత పరిష్కారంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఘనంగా శ్రీ షిర్డీ సాయి ఆలయ 17 వ వార్షికోత్సవం

భారీ అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్ 26:** శ్రీ శిరిడి సాయి ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలు ఆరిలోవ బాలాజీ నగర్ లో ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి సమీప ప్రాంతంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు.11వ వార్డ్ అధ్యక్షులుముగడ రాజారావు. మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారుద

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 26 :**చోడవరం నియోజకవర్గంలో నైపుణ్యం కలిగిన యువతకు అవకాశాలు కల్పించడమే అభివృద్ధి దిశగా తీసుకునే ముఖ్యమైన అడుగు. ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు పర్యవేక్షణలో చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో(కాలేజీ గ్రౌండు లో ) నిర్వహించిన మెగా జాబ్ మేళాకు. దాదాపు 30ం ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి ఈ కార్యక్రమానికి యువత నుండి విశేష స్పందన లభించింది.

సుమారు ఇంటర్వ్యూకి 999 మంది రాగ,సెలెక్ట్ ఐ జాయినింగ్ లెటర్ తీసుకున్న వాళ్ళు 285 మంది.

ఇలాంటి కార్యక్రమాలు నిరుద్యోగుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి అని . ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు అన్నారు.ఈ జాబ్ మేళా లో ఎమ్మెల్యే తో పాటు తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు ,గునూరు పెద్దబాబు ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డెడ నాగ గంగాధర్ , ఎం.పి.డి.ఓ. మరియు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు. యువత నైపుణ్యాభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది ప్రతిబింబం అని నిరుద్యోగులు వ్యక్త పరిచారు.

## ప్రైవేటు బస్సు బోల్తా.. ప్రయాణికులకు స్వల్ప గాయాలు

**నరసరావుపేట: పెన్ పవర్:** నరసరావుపేట శివారు శాంతి నగర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుండి చీరాల వెళుతుండగా జరిగిన ప్రమాదం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, నరసరావుపేట డిఎస్పీ , నాగేశ్వరరావు,ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## బ్యాన్ కీరవాణి....

**హైదరాబాద్, ఏప్రిల్ 26, పెన్ పవర్:**గత కొద్దిరోజుల నుండి ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి పై పలు ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంతో బిజీ గా గడుపుతున్న ఆయన, ఈటీవీ షో లో 24 సీజన్స్ ని పూర్తి చేసుకున్న 'పాడుతా తీయగా' సింగింగ్ షోలో న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నాడు. ఈ షో ద్వారా రీసెంట్ గానే ఎలిమినేట్ అయినా ప్రవస్తి కీరవాణి, చంద్రబోస్ , సునీత వంటి వారిపై తీవ్రంగా విరుచుకుపడిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ వ్యవహారం పై కీరవాణి ఇప్పటి వరకు ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. దశాబ్దాల నుండి ఇండస్ట్రీ లో ఉంటున్న కీరవాణి పై ఇప్పటి వరకు ఇలాంటి సంచలన ఆరోపణలు ఎవ్వరూ చెయ్యలేదు. ఆ అంశంపై కీరవాణి కి సపోర్ట్ చేసే వాళ్ళు కొంత మంది ఉంటే, వ్యతిరేకించే వాళ్ళు కూడా కొంతమంది ఉన్నారు.కానీ కీరవాణి ఒక సింగింగ్ షోలో క్రిస్టియన్ మతాన్ని పొగుడుతూ హిందూ మరియు ఇతర మతాలను అగౌరవపరిచాడు అంటూ కొన్ని హిందూ సంఘాలకు చెందిన ప్రముఖులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంతకు ఆయన ఏమన్నాడంటే 'నేను అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాను. కానీ క్రిస్టియన్ మతం అంటే కొంచెం ఎక్కువ ఇష్టం. ఎందుకంటే కేవలం ఈ మతం లో మాత్రమే క్షమించే తత్త్వం ఉంటుంది. మిగతా మతాల్లో అది కనపడదు' అంటూ చెప్పుకొచ్చాడు. దీనిపై నెటిజెన్స్ మామూలు రేంజ్ లో ఫైర్ కాలేదు. ముఖ్యంగా హిందూ మతానికి సంబంధించిన వారు అయితే కీరవాణి ని ఏకిపారేస్తున్నారు. ఇతని సినిమాలు బ్యాన్ చేయాలి అంటూ ట్వీట్స్ వేస్తున్నారు. ఒక గురువును కీరవాణి ని ఉద్దేశిస్తూ మాట్లాడిన కొన్ని మాటలు ఇప్పుడు సోషల్ మీడియా లో సంచలనంగా మారాయి. ఇంతకు అతను ఏమి మాట్లాడాడో క్రింది వీడియో లో చూడండి.ఇక కీరవాణి ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయానికి వస్తే మెగాస్టార్ చిరంజీవి తో 'విశ్వంభర' చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. రీసెంట్ గానే 'రామ రామ' అనే పాట కూడా విడుదలై మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. అదే విధంగా పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు' చిత్రానికి కూడా ఆయన సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రెండు పాటలు విడుదలై ఆడియన్స్ నుండి మంచి రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. ఈ రెండు కాకుండా ప్రస్తుతం పాన్ వరల్డ్ చిత్రం మహేష్ బాబు, రాజమౌళి చిత్రానికి కూడా ఈయనే సంగీత దర్శకుడు.

## దానం కారులో ఖర్చీఫ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, పెన్ పవర్:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీకి దూరం అయ్యేటట్లే కనిపిస్తున్నారు. ఆయన చేస్తున్నవ్యాఖ్యలు, చేస్తున్న పనులు మళ్లీ బీఆర్ఎస్ కు దగ్గరయ్యేందుకేనన్నది స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే తరచూ ఆయన చేస్తున్న కామెంట్స్ అధికార పార్టీకి వ్యతిరేకంగా, తాను ఎన్నికై బయటకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మారుతున్నాయి. ఈ సౌండ్ విన్న వారికి ఎవరికైనా దానం నాగేందర్ ఖచ్చితంగా తిరిగి కారు ఎక్కేందుకేనన్నది చిన్న పిల్లాడికి కూడా అర్థమవతుంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ నియోజకవర్గంలో గెలిచిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ కు అనుకూలంగా మారారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మొదటి నుంచి అంతే... అంతటితో ఆగకుండా సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కూడా 2024లో పోటీ చేసిన దానంనాగేందర్ ఓటమి పాలయ్యారు. అయితే గత కొంతకాలంగా అధికార పార్టీ నిర్ణయాలను బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. హైడ్రా కూల్చివేతలను ఆపేయాలనంటూ ఆయన హుకుం జారీ చేశారు. హైడ్రా వల్ల ప్రభుత్వ ప్రతిష్ట మరింత దిగజారి పోతుందని కూడా అన్నారు. అంతటితో ఆగకుండా దానం నాగేందర్ తన నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం కూడా చేశారు. దానం నాగేందర్ మూసీ నది ప్రక్షాళన జరగాలంటూనే అదే సమయంలో పేదల ఇళ్లను కూల్చితే తాను ఒప్పుకోనని తెగేసి చెబుతున్నారు. దానం నాగేందర్ కు మంత్రి పదవి వస్తుందని భావించినా అది సాధ్యంకాలేదు. దీంతో నాగేందర్ ఫ్రస్టేషన్ కు లోనవుతున్నట్లు కనిపిస్తుంది. తేలని నిర్ణయం తాజా వ్యాఖ్యలతో... ఇక మరో అడుగు ముందుకు వేసి హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదంలో నోటీసులు అందుకున్న ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు కూడా అండగా నిలిచారు. స్మితా సబర్వాల్ రీట్వీట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని అనడంతో దానం నాగేందర్ నేరుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగానే వ్యాఖ్యానించినట్లు స్పష్టమవుతుంది. స్మితా సబర్వాల్ కాంగ్రెస్ ను ఉద్దేశించి ఏమీ అనలేదని దానం నాగేందర్ వెనకేసుకొచ్చారు. మరొక వైపు ఈనెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతమవుతుందని కూడా దానం నాగేందర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఈ సభకు భారీ సంఖ్యలో జనం హాజరవుతారన్న ఆయన కేసీఆర్ ను చూసేందుకు, ఆయన మాటలను వినేందుకు ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అని కారులో కర్చీఫ్ వేసినట్లయింది.

## అమల్లోకి హెచ్ఎండీఏ బిల్డ్ నౌ సేవలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 పెన్ పవర్:** భవన నిర్మాణలు, లేఔట్ల అనుమతుల మంజూరు విషయంలో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త సంస్కరణలు తీసుకువచ్చింది. వేగంగా, సులభంగా అనుమతులు పొందేలా 'బిల్డ్ నౌ' అప్లికేషన్ సేవలను ప్రవేశపెట్టింది. మొదట్లో జీహెచ్ఎంసీ పరిధిలోనే ఈ సేవలు అందబాటులో ఉండగా%ఇ% తాజాగా హెచ్ఎండీఏ పరిధిలోనూ ఈ సేవలు ప్రారంభమయ్యాయి.టీజీ – బీపాస్ ద్వారా భవన నిర్మాణాలు, లేఔట్లకు అనుమతులు వచ్చేవి. అయితే ఇందులో ఇబ్బందులకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టడంతో పాటు అత్యంత వేగంగా అనుమతులు ఇచ్చేలా తెలంగాణ ప్రభుత్వం 'బిల్డ్ నౌ' వ్యవస్థను తీసుకువచ్చింది. తొలుత ఈ విధానాన్ని జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేయగా.. సత్ఫలితాలు వచ్చాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఈ అప్లికేషన్ ప్రత్యేకతలు, వివరాలెంటో ఇక్కడ తెలుసుకోండి%ఇ.

'బిల్డ్ నౌ' అప్లికేషన్ సేవలు – ముఖ్యమైన అంశాలు: రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 'బిల్డ్ నౌ' అనే అప్లికేషన్ తీసుకువచ్చింది.ఈ అధునాతన అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఈ సేవలను జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేశారు. దీని ద్వారానే దరఖాస్తులను స్వీకరించి భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆటోమేషన్ వంటి సాంకేతికతను ఉపయోగిస్తారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేయడమే 'బిల్డ్ నౌ' సేవల ముఖ్య ఉద్దేశ్యం.

ప్రస్తుతం %ఎవీణూ% పరిధిలోనూ ఈ అప్లికేషన్ ద్వారానే అనుమతులు మంజూరు చేసేలా ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మన్సిపాలిటీల్లోనూ ఈ సేవలు అమలు చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

ఈ అప్లికేషన్ ద్వారా వేగంగా ప్రాసెస్ పూర్తవుతుంది. అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ అని అధికారులు చెబుతున్నారు.గతంలో భవన నిర్మాణ అనుమతులు వారం నుంచి నెలరోజుల్లో వచ్చేవి. అయితే ఈ అప్లికేషన్ ద్వారా అత్యంత వేగంగా%ఇ% నిమిషాల వ్యవధిలోనే ఔట్ పుట్ ఉంటుంది.

# దువ్వాడ కొంపముంచిన అడల్టరీ

**విజయనగరం, ఏప్రిల్ 26, పెన్ పవర్:**
ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ రాజకీయ జీవితం డోలాయమానంలో పడింది. ఆయన రాజకీయ జీవితానికి ఫుల్ స్టాప్ పడేలా ఉంది. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దువ్వాడ శ్రీనివాస్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఎమ్మెల్సీ దువ్వాడ చెబుతున్నారు. అయితే పార్టీ క్రమశిక్షణ అతిక్రమించినందుకే వేటు వేసినట్లు హైకమాండ్ ప్రకటించింది. అదే సమయంలో మంత్రి లోకేష్ ను పొగడడం వల్లే దువ్వాడ శ్రీనివాసును సస్పెండ్ చేశారని టిడిపి, జనసేన సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్నాయి. ఇంకోవైపు వైసీపీ సోషల్ మీడియాలో మాత్రం దువ్వాడను ఏనాడో సస్పెండ్ చేయాల్సిందేనన్న పోస్టులు కనిపిస్తున్నాయి.అయితే రకరకాల విశ్లేషణలు ఉన్నాయి కానీ.. అసలు దువ్వాడను ఎందుకు సస్పెండ్ చేశారు అన్నది స్పష్టత లేకుండా పోతోంది. వాస్తవానికి దువ్వాడపై ఎప్పుడో సస్పెన్షన్ విధించాల్సి ఉన్న.. ఆయన వైఖరి మారుతుందేమోనన్న ఆలోచనతో ఇన్నాళ్లు హై కమాండ్ వేచి చూసినట్లు తెలుస్తోంది. రోజురోజుకు ఆయన పరిస్థితిపై విమర్శలు ఎక్కువ అవుతుండడంతో చివరికి వేటు వేశారని తెలుస్తోంది. భార్య పిల్లలతో తగాదా పెట్టుకున్నారు దువ్వాడ శ్రీనివాస్. ప్రేయసి మాధురితో కలిసి చట్టా పట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. రోజురోజుకు వారు స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో రచ్చకెక్కుతున్నారు. మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.

అది పార్టీకి చెడ్డ పేరుగా మారుతోంది. వాస్తవానికి కుటుంబ వివాదం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో టెక్కలి ఇన్చార్జి పోస్టు నుంచి దువ్వాడ శ్రీనివాసును తొలగించారు. అయితే అది పనిష్మెంట్ గా భావించలేదు దువ్వాడ. మళ్లీ ఎన్నికల నాటికి తనకే టికెట్ అన్న ధీమా ఆయనది. అందుకే కొంచెం విపరీతంగా ప్రవర్తించారు. అందుకే హై కమాండ్ తోక కత్తిరించినట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు టెక్కలి నియోజకవర్గంలో సైతం దువ్వేల మాధురి తల దూర్చుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జిగా పేరాడ తిలక్ ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో తిలక్కు శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. దువ్వాడ శ్రీనివాస్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేశారు. కానీ ఇద్దరూ ఓడిపోయారు. టెక్కలి ఇన్చార్జిగా దువ్వాడ శ్రీనివాసును తప్పించారు. పేరాడ తిలక్ కు ఆ బాధ్యతలు అప్పగించారు. కానీ ఇటీవల మాధురి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. పుష్ప డైలాగును గుర్తుచేసేలా..' దమ్ముంటే తెచ్చుకోరా టిక్కెట్టు.. తెచ్చుకుంటే వదిలేస్తే పోస్టింగు' ఆల్టో పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో

చర్చకు దారితీసింది. దీనిపై టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ తిలక్ తో పాటు చాలామంది వైసీపీ నేతలు హై కమాండ్కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపైనే హై కమాండ్ సీరియస్ గా స్పందించి చర్యలు తీసుకున్నట్లు సమాచారం.మరోవైపు అడల్టరీ పేరుతో దువ్వాడ శ్రీనివాస్ జంట చేస్తున్న హడావిడి అంతా ఇంతా కాదు. సోషల్ మీడియాతో పాటు మీడియా ఛానళ్లకు వారు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. అయితే ఇవి మహిళల విషయంలో ఇబ్బందికరంగా ఉన్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేతలు జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి ప్రవర్తనతో పార్టీకి చెడ్డ పేరు వస్తోందని.. ముఖ్యంగా మహిళలు యావగించుకుంటున్నారని.. చర్యలు తీసుకోకపోవడంతో హై కమాండ్ తీరును ఎక్కువమంది తప్పు పడుతున్నారని ఫిర్యాదు చేశారు. అందుకే అధినేత జగన్మోహన్ రెడ్డి చర్యలకు ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# భారత్ సమ్మిట్‌లో ఇండియా మ్యాప్‌ని అలా?

## రేవంత్ సర్కారు కొత్త తలనొప్పి



**హైదరాబాద్, ఏప్రిల్ 26,పెన్ పవర్:**జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన మారణహోమంపై దేశమంతా రగిలిపోతున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ మరో వివాదంలో చిక్కుకుంది. 'గ్లోబల్ జస్టిస్ అందించడమే ప్రధాన లక్ష్యం' అనే ఇతివృత్తంతో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏప్రిల్ 25 నుంచి ఏప్రిల్ 26 వరకు "భారత్ సమ్మిట్ 2025" నిర్వహిస్తుండగా.. సుమారు 100 దేశాల నుంచి 450 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమ్మిట్?లో.. ఏర్పాటు చేసిన భారతదేశ చిత్ర పటం తప్పుగా ఉండటం ఇప్పుడు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. భారత సమ్మిట్‌లో పాల్గొన్న ఫొటోలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేయగా.. ఈ వివాదం చెలరేగింది. రాజగోపాల్ రెడ్డి ఫొటోల్లో దూరంగా ఓ ఇండియా చిత్రం కనిపిస్తుండగా.. అందులో జమ్మూ కాశ్మీర్‌ను పూర్తిగా ముద్రించనట్టుగా కనిపిస్తోంది. దీంతో.. ఒక్కసారిగా వివాదం చెలరేగింది. బీజేపీ నేతలే కాకుండా చాలా మంది నెటిజన్లు.. ఈ విషయంపై తీవ్ర స్థాయిలో విమర్శలతో విరుచుకుపడ్డారు. ఈ పరిణామంతో కాసేపటికే ఆ పోస్ట్‌ని రాజగోపాల్ రెడ్డి డిలీట్ చేశారు.అయినప్పటికీ.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోస్ట్ చేసిన ఫొటోలను స్క్రీన్ షాట్ తీసిన.. బీజేపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ రచ్చ చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ దేశద్రోహి, ప్రజావ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేసే ఓ క్లాసిక్ ఉదాహరణ అని బీజేపీ నేతలు ఆరోపిస్తూ.. పోస్టులు పెడుతున్నారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ అఫీషియల్ ఖాతాలో స్క్రీన్ షాట్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు పోస్ట్ చేశారు. తెలంగాణ ప్రజల పన్నుల నుంచి వచ్చిన ప్రభుత్వ నిధులను వినియోగిస్తూ.. కేవలం కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రమే ఆహ్వానితులుగా సమ్మిట్‌ను నిర్వహించారని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు, ఇది దేశ ద్రోహం అని బీజేపీ తెలంగాణ అభివర్ణించారు.కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యాప్‌లో లద్దాఖ్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ను ఉద్దేశపూర్వకంగా తొలగించారని బీజేపీ తెలంగాణ మండిపడింది. ఇది ప్రపంచానికి చాలా ప్రమాదకరమైన, నీచమైన సందేశాన్ని పంపుతోందని నిప్పులు చెరిగింది. అంటే ఇవి ఇకపై భారత్‌లో భాగం కావని వారి ఉద్దేశమంటూ విమర్శించింది. ప్రజల పన్ను డబ్బులతో నిర్వహించిన ఈ కార్యక్రమం మన జవాన్ల త్యాగాలను అవమానించడం మాత్రమే కాకుండా, భారత దేశ సార్వభౌమాధికారాన్ని నేరుగా దెబ్బతీయడంగా బీజేపీ తెలంగాణ తీవ్ర స్థాయిలో దుయ్యబట్టింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అన్ని రెడ్ లైన్స్ దాటి పోయిందని.. ఇది దేశద్రోహ చర్య అని స్పష్టంగా కనిపిస్తోందని బీజేపీ తెలంగాణ దుయ్యబట్టింది.కాంగ్రెస్ పార్టీ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల్లోనూ ఇదే తరహా వివాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో భారత దేశ పటాన్ని కశ్మీర్, లేహ్ లేకుండా ముద్రించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. బీజేపీ నాయకులు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కావాలనే దేశానికి వెన్నుపోటు పొడుస్తోందని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పుడు తాజాగా చోటుచేసుకున్న ఈ ఘటన కూడా అదే తరహా దేశద్రోహ చర్య అని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పందించి వివరణ ఇవ్వాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. ఈ వ్యవహారం రానున్న రోజుల్లో రాజకీయంగా ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

# టార్గెట్ స్లీపర్ సెల్స్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, పెన్ పవర్:**
2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. పుల్వామా 2019 తర్వాత జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇది ఒకటి. ఈ దాడి తర్వాత, కర్ణాటక సర్కార్ అప్రమత్తమైంది. ముఖ్యంగా బెంగళూరులో భద్రతను పటిష్టం చేసుకునేందుకు వేగంగా చర్యలు చేపట్టింది.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ పౌరులకు అన్ని వీసాలు రద్దు చేసింది కేంద్రం. పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీచేశారు. మెడికల్ వీసాలకు మాత్రం ఏప్రిల్ 29 వరకు అనుమతి ఇచ్చారు. భారత పౌరులు పాకిస్తాన్ వెళ్లరాదని కేంద్రం సూచించింది. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, పాకిస్థానీయులను వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ నుండి అక్రమ వలసదారులను, స్లీపర్ సెల్స్‌ను వెతికే పనిలో పడ్డారు కర్ణాటక పోలీసులు.సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించాలన్న కేంద్రం ఆదేశాలను అనుసరించి, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని వారిని గుర్తించి బహిష్కరించడంలో కర్ణాటక ప్రభుత్వం అన్ని విధాలుగా జాగ్రత్త తీసుకుంటుందని కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర స్పష్టం చేశారు. అక్రమ నివాసితులపై ఉచ్చు బిగించడంతోపాటు.. సరైన డాక్యుమెంటేషన్ లేని పాకిస్తాన్ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని పరమేశ్వర తెలిపారు. "కేంద్ర నిఘా సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, కర్ణాటకలో, ముఖ్యంగా బెంగళూరులో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, అదుపులోకి తీసుకుని, బహిష్కరణ కోసం వారిని హైకమిషన్‌కు అప్పగిస్తామని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి, కర్ణాటక రాష్ట్ర పోలీసులు లాడ్జీలు, అతిథి గృహాలు, ఇతర స్థావరాల్లో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. స్లీపర్–సెల్ కార్యకలాపాల గురించి ఏదైనా సమాచారం అందిన వెంటనే చర్య తీసుకోవడానికి నగరవ్యాప్తంగా స్థానిక పోలీసు స్టేషన్లలో %జదీ×, ×దీ% అధికారులను మోహరించారు.బెంగళూరులో పాకిస్తానీయులు ఉన్నారంటూ ఇటీవలి శాసనసభ సమావేశంలో పరమేశ్వర తెలిపారు. కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 137 మంది అక్రమ వలసదారులను గుర్తించి అరెస్టు చేసిందని, వారిలో 25 మంది పాకిస్తానీ జాతీయులు అని వెల్లడించారు. ఇందులో 84మందిని బెంగళూరు నగరంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ నుండి వచ్చి సరియైన పత్రాలు లేని నివాసితులకు బెంగళూరు మహానగరం ప్రాథమిక కేంద్రంగా మారిందన్నారు.2024 చివరలో, ఇంటెలిజెన్స్ బ్యూరో సూచన ప్రకారం బెంగళూరు శివార్లలోని జిగాని పారిశ్రామిక బెల్ట్‌లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో నకిలీ పత్రాలతో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ఒక పాకిస్తానీ జాతీయుడు, మరో ముగ్గురు అనుమానితులను అరెస్టు చేశారు. వారికి నకిలీ పాస్‌పోర్ట్‌లు, గుర్తింపు తారుమారుకి దోహదపడే పెద్ద రహస్య నెట్‌వర్క్‌తో సంబంధాలున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇటువంటి స్లీపర్ సెల్స్ నెలలు, సంవత్సరాలు సైలెంట్‌గా ఉంటారని, పెద్ద టాస్క్‌లో భాగం అయ్యేవరకు నగరంలోని సాధారణ జనంతో కలిసిపోతారని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నారు. స్లీపర్ సెల్స్‌పై ఫుల్ ఫోకస్ పెట్టిన బెంగళూరు పోలీసులు.. ఎలాంటి కమ్యునల్ హింసకు తావు లేకుండా%ఇ%. వారి అంతు తేల్చగలరా అన్నది ముమ్మందు తేలనుంది.

# కరోనా నుంచి కోలుకోని మెట్రో...

**హైదరాబాద్, ఏప్రిల్ 26,పెన్ పవర్:**
హైదరాబాద్ నగర ప్రజల నుంచి విశేషమైన ఆదరణ పొందినప్పటికీ.. మెట్రో రైల్ ఆర్థికంగా కుదేలవ్వడానికి అనేక కారణాలు ఉన్నాయి. 2020–21 మధ్య ప్రపంచాన్ని వణికించిన కోవిడ్–19 మహమ్మారి సమయంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా దాదాపు ఒక సంవత్సరం పాటు మెట్రో సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సమయంలో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా స్తంభించడంతో ఆదాయం భారీగా పడిపోయింది.మరోవైపు.. మెట్రో ప్రాజెక్ట్ కోసం తీసుకున్న భారీ రుణాల చెల్లింపుల భారం సంస్థపై తీవ్రంగా ఉంది. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న రుణాలకు అధిక వడ్డీలు చెల్లించాల్సి

రావడంతో ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. ప్రయాణికుల సంఖ్య కోవిడ్ ముందు స్థాయికి చేరుకోవడానికి దాదాపు రెండేళ్లు పట్టడం కూడా నష్టాలకు ఒక ప్రధాన కారణం. ఈ అంశాలన్నీ కలిసి మెట్రోకు రూ. 4,828.55 కోట్ల నష్టం వాటిల్లిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గతేడాది మెట్రో తన కొన్ని ఆస్తులను తాకట్టు పెట్టడం ద్వారా కొంతమేరకు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించింది.టికెట్ల విక్రయం.. ప్రకటనల ద్వారా మెట్రో సుమారు రూ.1400 కోట్ల ఆదాయం పొందినప్పటికీ.. చెల్లించాల్సిన అధిక వడ్డీలు ఈ ఆదాయాన్ని మించిపోతున్నాయి. దీంతో మెట్రో నిరంతరం భారీ నష్టాల్లో కూరుకుపోతోంది. భవిష్యత్తులో

ఈ ఆర్థిక సంక్షోభం నుంచి హైదరాబాద్ మెట్రో ఎలా బయటపడుతుందో చూడాల్సి ఉంది. ప్రభుత్వం లేదా ఎల్ అండ్ టీ సంస్థ నుంచి ఎలాంటి సహాయం అందుతుందో వేచి చూడాలి. ఈ నేపథ్యంలోనే.. మెట్రో టికెట్ ధరలు పెంచనున్నారన్న వార్తలు వైరల్ అవుతుండగా.. అలా అయినా నష్టాలను కొంతమేర పూడ్చొచ్చన్న ఆలోచన చేస్తున్నట్టుగా సమాచారం.

# సండేనే డబుల్ ధమాకా: ఇకపై శనివారం ఒకటే ఐపీఎల్ మ్యాచ్.. కారణం ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో వీకెండ్ వచ్చిందంటే క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ ధమాకా ఖాయం. శనివారం, ఆదివారం రెండు మ్యాచ్ లు జరగడమే ఇందుకు కారణం. రెండు రోజులు మొత్తం నాలుగు మ్యాచ్ లు అభిమానులకు మంచి కిక్ ఇస్తాయి. ఈ రెండు రోజులు డబుల్ హెడ్డర్ ఉండడంతో అభిమానులు తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే క్రికెట్ అభిమానులకు ఇక నుంచి చిన్న షాక్. ప్రస్తుత సీజన్ లో ఇకపై శనివారం ఒకటే మ్యాచ్ జరగనుంది. గత మూడు వారాలుగా రెండు మ్యాచ్ లు చూస్తూ ఎంజాయ్ చేసిన ఫ్యాన్స్ కు ఇది ఒకరకంగా బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఆటగాళ్లు అలసిపోకుండా ఉండాలని.. టోర్నీ చివరి దశలో అన్ని జట్లకు రెస్ట్ అవసరమని భావిస్తూ ఐపీఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఆదివారం మాత్రమే ఎప్పటిలాగే రెండు మ్యాచ్ లు జరుగుతాయి. ఈ సీజన్ లో ఒక ఆదివారం మాత్రమే ఒక మ్యాచ్ నిర్వహించాల్సి వచ్చింది. అయితే దీనికి కారణం లేకపోలేదు. (ఏప్రిల్ 6) మధ్యాహ్నం కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ శ్రీరామ నవమి పండుగ కారణంగా పోస్ట్ పోన్ చేయాల్సి వచ్చింది. కోల్?కతాలో శ్రీరామ నవమి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించే అవకాశం ఉండటంతో.. అటు ఊరేగింపు వేడుకలకు.. ఇటు మ్యాచుకు బందోబస్తు ఇవ్వడం కష్టమని కోల్?కతా పోలీసులు ఐపీఎల్ మ్యాచుకు అనుమతి నిరాకరించారు. నేడు ఐపీఎల్ లో శనివారం (ఏప్రిల్ 26) కోల్ కతా నైట్ రైడర్స్ తో పంజాబ్ కింగ్స్ తలపడుతుంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు కేకేఆర్ కు అత్యంత కీలకంగా మారింది. మరోవైపు పంజాబ్ ఈ మ్యాచ్ లో గెలిచి ప్లే ఆఫ్స్ రేస్ లో ముందుకెళ్లాలని భావిస్తుంది. రేపు ఆదివారం (ఏప్రిల్ 27) యధా విధిగా రెండు మ్యాచ్ లు జరుగుతాయి. మధ్యాహ్నం మ్యాచ్ లో లక్నో సూపర్ జయింట్స్ తో ముంబై ఇండియన్స్.. సాయంత్రం రాయల్ ఛాలెంజర్స్ తో ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి.

# టీమిండియాతో పాటు సౌతాఫ్రికా, శ్రీలంక.. ట్రై సిరీస్ లైవ్ స్ట్రీమింగ్, షెడ్యూల్ వివరాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మహిళా క్రికెటర్లు వరల్డ్ కప్ కు ముందు కొత్త సవాలుకు సిద్ధం కానున్నారు. శ్రీలంక గడ్డపై ట్రై సిరీస్ ఆడేందుకు రెడీ అయిపోయారు. భారత్, శ్రీలంక, సౌతాఫ్రికా ఈ ముక్కోణపు సిరీస్ ఆడనున్నాయి. ఆదివారం (ఏప్రిల్ 27) ఈ మెగా సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ లో భాగంగా మొత్తం 7 మ్యాచ్ లు జరుగుతాయి. అన్ని మ్యాచ్ లకు కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. మే 11 న జరగబోయే ఫైనల్ తో ఈ టోర్నీ ముగుస్తుంది. ఫైనల్‌కు ముందు అన్ని జట్లు నాలుగు మ్యాచ్ లు ఆడతాయి.
రౌండ్ రాబిన్ లీగ్ లో భాగంగా ఒక్కో జట్టు మిగిలిన జట్లతో రెండేసి మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. వన్డే ఫార్మాట్ లో జరగబోయే ఈ టోర్నీలో తొలి మ్యాచ్ లో శ్రీలంకతో ఇండియా ఆదివారం (ఏప్రిల్ 27) తలబడుతుంది. జట్టు విషయానికి వస్తే లెఫ్ట్ హ్యాండర్ స్పిన్నర్లు శుచి ఉపాధ్యాయ్, శ్రీ చరణిలకు అవకాశం దక్కింది. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ కశ్వి గౌతమ్ తొలి సారి తొలిసారి జట్టులో స్థానం దక్కించుకుంది. యస్తిక భాటియా, స్నేహ్ రాణా కూడా తిరిగి జట్టులోకి వచ్చారు. శ్రీలంక జట్టుకు అనుభవజ్ఞురాలైన ఆల్ రౌండర్ చమరి అథపత్తు నాయకత్వం వహిస్తారు. సౌతాఫ్రికా జట్టుకు లారా వోల్వార్ట్ కెప్టెన్ గా చేస్తుంది.
శ్రీలంక మహిళల ట్రై-సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు జరుగుతాయి.

**మహిళల ట్రై-సిరీస్‌ను ఎక్కడ చూడాలంటే..?**

శ్రీలంక మహిళల ట్రై-సిరీస్‌లోని మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం ఫ్యాన్‌కోడ్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది.

**ఇండియా, శ్రీలంక, సౌతాఫ్రికా స్వాడ్స్:**

**భారత జట్టు:**

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా, దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, కష్వీ గౌతమ్, స్నేహ రాణా, అరుంధతి రెడ్డి, తేజల్, శ్రీ హసబ్నీలు

**దక్షిణాఫ్రికా జట్టు:**

లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, నాడిన్ డి క్లెర్క్, అన్నరీ డెర్క్‌సెన్, లారా గూడాల్, సినాలో జాఫ్తా, అయాబొంగా ఖాకా, మసబాటా క్లాస్, సన్ లూస్, కరాబో మెసో, నోంకులులేకో మ్లాబా, షేష్నీ, ఎమ్ షన్గాన్, నోన్‌స్, ఎం షన్గాన్

**శ్రీలంక జట్టు:**

చమరి అతపత్తు (కెప్టెన్), విష్మి గుణరత్నే, హర్షిత సమరవిక్రమ, నీలాక్షి సిల్వా, కవిషా దిల్హరి, అనుష్క సంజీవని, హాసిని పెరీరా, పియుమి వత్సలా, మనుడి నానయక్కర, దేవ్మీ విహంగ, ఇనోకా రణవీర, ఇనోకా రణవీర, ఇనోకా రనవీర సెవ్వండి, మల్కి మదార, సుగండిక కుమారి, అచ్చిని కులసూర్య

**ట్రై-సిరీస్ షెడ్యూల్**

మొదటి వన్డే: శ్రీలంక , భారత్, ఆదివారం, ఏప్రిల్ 27
రెండో వన్డే : భారతదేశం,. దక్షిణాఫ్రికా, మంగళవారం, ఏప్రిల్ 29
మూడో వన్డే: శ్రీలంక , దక్షిణాఫ్రికా, శుక్రవారం, మే 02
నాలుగో వన్డే: శ్రీలంక , భారత్, ఆదివారం, మే 04
ఐదో వన్డే: దక్షిణాఫ్రికా , భారత్, బుధవారం, మే 07
ఆరో వన్డే: శ్రీలంక , దక్షిణాఫ్రికా, శుక్రవారం, మే 09
ఫైనల్: ఆదివారం, మే 11

# ఐసీసీ ఈవెంట్స్ కూడా వద్దు.. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలపై బీసీసీఐకి గంగూలీ విజ్ఞప్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** మంగళవారం (ఏప్రిల్ 22) పహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాకిస్తాన్‌తో ఎలాంటి సంబంధాలను అయినా వదులుకోవాలని భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తెలిపారు. ప్రతి సంవత్సరం భారత గడ్డపై ఏదో ఒక ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతాయని.. ఇకపై ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేమని టీమిండియా మాజీ కెప్టెన్ అన్నారు. పాకిస్తాన్‌తో ఇండియా తన క్రికెట్ సంబంధాలన్నింటినీ తెంచుకోవాలని.. ఈ క్రమంలో ఐసీసీ, ఆసియా టోర్నమెంట్లలో కూడా పాక్ జట్టుతో మ్యాచ్ లు ఆడకూడదనే తన అభిప్రాయాన్ని బలంగా చెప్పుకొచ్చారు. గంగూలీ మాట్లాడుతూ "100 శాతం పాకిస్థాన్ తో ఇండియా అన్ని రకాల సంబంధాలను తెంచుకోవాలి. ఉగ్రవాదంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి సంవత్సరం ఇలాంటివి జరుగుతుండటంతో ఈ విషయాన్ని తమాషాగా తీసుకోకూడదు. ఉగ్రవాదాన్ని సహించేది లేదు". అని సౌరవ్ గంగూలీ విలేకరులతో అన్నారు. పహల్గాంలో ఉగ్రవాదుల నరమేధం తర్వాత.. బీసీసీఐ పాకిస్తాన్ తో ఇక నుంచి క్రికెట్ మ్యాచులు ఆడేది లేదని స్పష్టం చేసింది. తటస్థ వేదికలపైన కూడా పాక్ తో మ్యాచ్ లు ఆడేది లేదని.. ఖరాఖండీగా తేల్చి చెప్పింది. ఐసీసీ నిర్వహించే సిరీస్ ల విషయంలో ఆడాలా వద్దా అనేది.. భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఉంటుందని.. ప్రభుత్వం అనుమతి ఇస్తే అప్పుడు ఆలోచిస్తామని అంటోంది బీసీసీఐ. ఐసీసీ ఈవెంట్స్ లోనూ పాకిస్థాన్, ఇండియాను ఒకే గ్రూప్ లో ఉండకుండా చూడాలని ఐసీసీని బీసీసీఐ కోరింది. ఇండియా, పాక్ క్రికెట్ ఫీల్డ్‌లో తలపడితే చూడాలని ప్రపంచమంతా కోరుకుంటుంది. కానీ ఈ రెండు జట్ల మధ్య ఇకపై క్రికెట్ చూడడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తుంది. చివరిసారిగా 2012లో పాకిస్థాన్ భారత్ లో పర్యటించింది. 2008 లో భారత్ చివరిసారిగా పాకిస్థాన్ లో పర్యటిచింది. 2012 తర్వాత ఇరు జట్లు ఐసీసీ ట్రోఫీలో మాత్రమే తలబడుతున్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ లో జరగనుంది. ఈ పర్యటనకు పాక్ గడ్డపై భారత్ అడుగుపెట్టే అవకాశాలు కనిపించడం లేదు.

**'ఎగ్జిబిట్' కోసం మెస్మరైజింగ్ మృనాల్ యొక్క మాయా లుక్స్!**



# యానిమల్ బ్యూటీ అప్పుడే బోర్ కొట్టేసిందా..?

ఏడెనిమిది ఏళ్ల క్రితం మామ్, పోస్టర్ బోయ్స్ సినిమాలతో తెరంగేట్రం చేసింది బాలీవుడ్ భామ త్రిప్తి డిమ్రి. కెరీర్ లో తనకు వచ్చిన అవకాశాలు చేస్తూ వచ్చింది. ఐతే ఎప్పుడైతే యానిమల్ సినిమా వచ్చిందో ఆ సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. అంతకుముందు త్రిప్తిని గుర్తు పట్టని వారు కూడా త్రిప్తి కనిపిస్తే చాలు ఫోటోల కోసం ఎగబడుతున్నారు. యానిమల్ సినిమా ఇచ్చిన ఐడెంటిటీ అంతా ఇంతా కాదు అంటూ త్రిప్తి చాలా ఇంటర్వ్యూస్ లో చెప్పుకొచ్చింది. యానిమల్ క్రేజ్ తో త్రిప్తికి బాలీవుడ్ లో మరికొన్ని ఛాన్స్ లు వచ్చాయి. ఈ రెడేళ్లలో అమ్మడు హిందీలో నాలుగైదు సినిమాలు చేసింది. యానిమల్ సినిమాలో జోయా పాత్రలో త్రిప్తి ఆడియన్స్ ని మంత్రి ముగ్ధుల్ని చేసింది. ఆ క్రేజ్ తో కొన్నేళ్ల పాటు బాలీవుడ్ లో తన హవా కొనసాగిస్తుందని అనుకున్నారు కానీ మూడు నాలుగు సినిమాలకే అమ్మడి పని అయిపోయింది. లాస్ట్ ఇయర్ త్రిప్తి బ్యాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా ఓ వాలా వీడియో, భూమ్ భూలియా 3 సినిమాల్లో నటించింది. ఈ సినిమాల్లో కూడా త్రిప్తి గ్లామర్ ట్రీట్ తో అదరగొట్టింది. కానీ యానిమల్ లో వచ్చిన క్రేజ్ మాత్రం రాబట్టలేకపోయింది. ప్రస్తుతం అమ్మడు దఢక్ 2 తో పాటు మరో సినిమా చేస్తుంది. ఈ సినిమాల మీదే తన హోప్స్ అన్నీ పెట్టుకుంది త్రిప్తి డిమ్రి.యానిమల్ టైం లో సౌత్ నుంచి ముఖ్యంగా టాలీవుడ్ నుంచి త్రిప్తికి ఆఫర్లు రావడం ఖాయమని అనుకున్నారు. ఒకటి రెండు సినిమాల్లో హీరోయిన్ గా డిస్కషన్స్ కూడా జరిగాయని టాక్. ఐతే త్రిప్తి తెలుగు ఎంట్రీ ఇవ్వకముందే మళ్లీ కెరీర్ డౌన్ ఫాల్ అవుతుంది. లాస్ట్ ఇయర్ 3 సినిమాల్లో నటించినా అమ్మడు ఎలాంటి ప్రభావం చూపించకపోయే సరికి త్రిప్తి అప్పుడే బోర్ కొట్టేసిందా అని అనుకుంటున్నారు. ఏది ఏమైనా అందాల భామకి మళ్లీ యానిమల్ లాంటి సినిమా పడితే మాత్రం తిరిగి ఫాంలోకి వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. త్రిప్తి టాలీవుడ్ ఎంట్రీ ఇస్తే మాత్రం అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఆమధ్య విజయ్ దేవరకొండ సినిమాలో త్రిప్తి నటిస్తుందని మీడియాలో వార్తలు వచ్చాయి కానీ వాటిలో వాస్తవం లేదని తెలుస్తుంది.



**గ్రీన్ సీక్విన్స్‌లో అనన్య పాండే స్టన్స్**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com